మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
మంగళవారం - 10 - జూన్ - 2025 : పేజీలు 12

## మైనర్ బాలిక పై జరిగిన అత్యాచారం కేసులో నిందితులు అరెస్టు

➲ మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న




**పుట్టపర్తి జూన్ 9 మనం న్యూస్ :** సత్య సాయి జిల్లా, రామగిరి మండలం, ఏడుగుర్రాలపల్లి గ్రామంలో మైనర్ బాలిక పై జరిగిన అత్యాచారం కేసులో ఆరుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్లు శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న వెల్లడించారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్‌తో

మిగతా 6లో

# జాయింట్ కలెక్టరు సార్...ఆదుకోండి..




మిగతా 2లో

- ✦ అనంతపురం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో పైసావసూల్
- ✦ ఉన్నతాధికారుల ఆదేశాల బేఖాతరు
- ✦ కార్యాలయం చుట్టూ కాళ్లఅరిగేలా తిరుగుతున్న భూబాధితులు
- ✦ ఆగని క్షేత్రస్థాయి పైఅధికారి ఆగడాలు
- ✦ అతనిపై తీవ్రమైన ఎసిబి అధికారుల నిఘా

**అనంతపురం సిటీ ప్రతినిధి, జూన్ 09, మనంన్యూస్ :** ముఖ్యంగా బాధితులను కాళ్ల అరిగేలా తిప్పుతూ కబ్జాదారులకు జాయింట్ కలెక్టరు కోర్టుకు

*అనంతపురం రూరల్ తహశీల్దార్ కార్యాలయంలో భూవ్యవహారాలన్నీ "తమ్ముడు... తమ్ముడే, పేకాట.. పేకాటే" అన్న చందంగా సాగుతున్నాయి. ఏకంగా కలెక్టరు, జాయింట్ కలెక్టరు ఆదేశాలు ఇచ్చినా కూడా అవి తుంగలోతొక్కుతున్నారు. తమ చేయి తడపందే సాక్ష్యాత్తు ముఖ్యమంత్రి చెప్పిన కూడా పని చేయుమనే ధోరణిలో కార్యాలయంలో పైస్థాయి నుంచి కింది స్థాయి అధికారులు వరకు అదే తీరు ఉంది. ఆ కార్యాలయ ఉన్నతాధికారి కొన్ని భూవ్యవహారాల్లో బాధితులకు పక్షాన ఉండాల్సింది పోయి ఎవరైతే పైసలిస్తారో వారి పక్షాన నిలబడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.*



తహసిల్దార్ ఎదుట నెలల తరబడి తిరుగుతున్న సమస్య పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్న ఓ మాజీ సైనికుడు

## తన్మయి హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

జడ్పీ ఛైర్పర్సన్ బోయ గిరిజమ్మ డిమాండ్.. జిల్లా ఎస్.పికి వినతిపత్రం



**అనంతపురము జూన్ 09 మనం న్యూస్ ప్రతినిధి:** నగరంలోని రామకృష్ణ కాలనీకి చెందిన 20 ఏళ్ల తన్మయని దారుణంగా హతమార్చిన వారిని కఠినంగా శిక్షించాలని ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ డిమాండ్ చేశారు. వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక యస్.పి కార్యాలయంకు

మిగతా 2లో



## ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానం




మిగతా 6లో

- ▪ అవార్డ్స్ పొందిన విద్యార్థులకు రూ.20 వేల నగదు, మెడల్స్, మొమెంటోల బహూకరణ
- ▪ నాగరిక ప్రపంచంలో విద్యార్థులు సోషల్ మీడియా, డ్రగ్స్ మహమ్మారి వలలో చిక్కుకోవద్దు
- ▪ జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్
- ▪ మానవ వనరులశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యారంగంలో వినూత్నమైన కార్యక్రమాలకు శ్రీకారం
- ▪ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**కొత్తచెరువు,జూన్ 9 మనంన్యూస్ :** సోషల్ మీడియా మాయలో పడి విద్యార్థులు వారి విలువైన సమయాన్ని వృధా చేయవద్దని శ్రీ సత్య సాయి జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ విద్యార్థులకు పిలు పు నిచ్చారు. సోమవారం జిల్లా విద్యా శాఖ, సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో కొత్త చెరువు ధర్మవరం రోడ్డు వైపునున్న మైలేపల్లి శ్రీ వెంకటేశ్వర కళ్యాణ మండపంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 - 2025 విద్య సంవత్సరంలో నిర్వహించిన

# షైనింగ్ స్టార్స్ స్పూర్తిదాయకంగా నిలవాలి



**అనంతపురం, జూన్ 09 మనం న్యూస్ ప్రతినిధి :** ఇతర విద్యార్థులలో కూడా చదువు పట్ల ఆసక్తిని పెంచాలన్నారు. జిల్లాలో చాలామంది పిల్లలు పెద్దపెద్ద సాధనలు చేశారని, స్టేట్ టాపర్స్ ఉన్నారన్నారు., ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో జరిగే పరీక్షలలో కూడా జిల్లా నుంచి 4, 5వ ర్యాంకులను తీసుకురావడం జరిగిందన్నారు. ఇందుకు చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రభుత్వం ఇస్తున్న పథకాలను ఉపయోగించు కున్నారన్నారు. తల్లిదండ్రులు లేకుండా

*తమతో పాటు చదువుతున్న ఇతర విద్యార్థులకు కూడా షైనింగ్ స్టార్స్ స్ఫూర్తిదాయకంగా నిలవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ పిలుపు నిచ్చారు. అనంతపురం నగరంలోని 3వ రోడ్డులో ఉన్న జిఆర్ ఫంక్షన్ హాల్ (గార్డెన్స్) లో విద్యాశాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన షైనింగ్ స్టార్స్ - 2025 కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇప్పటికే ఇంటర్మీడియట్ కళాశాలలు ఈనెల 2వ తేదీ మొదలు కాగా, పాఠశాలలు ఈనెల 12వ తేదీన పునః ప్రారంభం కానున్నాయన్నారు. కాగా షైనింగ్ స్టార్స్ కింద ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు అందరినీ కూడా అధికారికంగా జిల్లా స్థాయిలో ఒక కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సన్మానించడం జరుగుతోందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ల ఆలోచన ప్రకారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులు జిల్లాలో ఉన్న ఇతర పిల్లలకు స్ఫూర్తిదాయకంగా ఉండాలన్నారు.*




- ○ విద్యార్థులలో చదువు పట్ల ఆసక్తిని పెంచాలి
- ○ జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్
- ○ అమ్మాయిలు అబ్బాయిలకు ధీటుగా చదువుకోవాలి
- ○ సెల్ ఫోన్లు వాడకండి
- ○ రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- ○ జిఆర్ ఫంక్షన్ హాల్లో షైనింగ్ స్టార్స్ - 2025 కార్యక్రమం
- ○ విద్యార్థినీ విద్యార్థులకు మెడల్స్, సర్టిఫికెట్లు, రు.20 వేల చొప్పున చెక్కులను అందజేసిన జిల్లా కలెక్టర్, రాప్తాడు ఎమ్మెల్యే

మిగతా 2లో

# జాయింట్ కలెక్టరు సార్... ఆదుకోండి..

వెళ్లమని, లేదా హైకోర్టుకు వెళ్లమని ఉద్దేశ్యపూర్వకంగా సమయం ఇస్తున్నారు. దీంతో భూబాధితులకు న్యాయం చేయాలని జాయింట్ కలెక్టరు నుంచి ఉత్తుర్వులు ఉన్నా కూడా కాలయాపన చేయడంతో కబ్జాదారులకు ప్రత్య క్షంగా, పరోక్ష్యంగా కొమ్ముకాస్తున్నారనే విమర్శలున్నాయి. ఇక క్షేత్రస్థాయిలో వెళ్లే ఓ పైఅధికారి ఆగడాలు శృతిమించాయని ప్రజలు బహిరంగంగా చర్చించుకుంటు న్నాయి. ఇప్పటికే ఆ అధికారి మీద ఎసిబి శాఖ నిఘా ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. నగరంలోని ఓ ప్రాంతంలో రెండు కోట్ల రూపాయలతో బహుళ అంతస్తు భవనాన్ని కూడా నిర్మిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ప్రతి రెవెన్యూ గ్రామంలో దళారులను పెట్టుకుని భూవ్యవహారాలను మూడో కంటికి తెలియకుండా నడుపుతున్నారనే విమర్శలున్నాయి. అనంతపురం రూరల్‌లోని చియ్యేడు గ్రామానికి చెందిన సర్వే నెంబరు 246-1ఏ లోని 1.07 ఎకరాల భూవ్య వహారం తహశీల్దార్ కార్యాలయ ఉన్నతాధికారి ఉద్దేశ్యపూర్వకంగా తప్పుదోవ పట్టిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సర్వే నెంబరు 246-1ఏ లోని 1.07 ఎకరాల భూమిపై చిత్ర జయమ్మకు, ఆమె భర్త చిత్ర పెద్దఓబులేసుకు వంశపార్యపరంగా హక్కు వచ్చింది. రెవెన్యూ అధికారుల తప్పిదాల వల్ల కె.సురేష్‌రెడ్డి పేరు మీద ఆన్‌లైన్‌లో ఈ భూమిని ఎక్కించారు. దీనిపై బాధితులు చిత్ర జయమ్మ 2022 సంత్సరంలో ఆర్డీవో కోర్టును ఆశ్రయించింది. ఇరు వాదనలు విన్న ఆర్డీవో 2023 సంవత్సరంలో ఈ భూమి జయమ్మకు చెందుతుందని, తక్షణమే ఆన్‌లైన్‌లో సురేష్‌రెడ్డి పేరును తొలగించాలని ఉత్తుర్వులు జారీ చేశారు. ఈ ఉత్తర్వులును సవాలు చేస్తూ సురేష్‌రెడ్డి అను వ్యక్తి జాయింట్ కలెక్టరు కోర్టును ఆశ్రయించారు. అక్కడ కూడా ఇరు వాదనలు విన్న జాయింట్ కలెక్టరు సరైన పత్రాలు, ఆధారాలు లేవని సురేష్‌రెడ్డి అప్పిలును తిరస్కరించారు. తక్షణమే జయమ్మ పేరును ఆన్‌లైన్‌లో ఎక్కించాలని ఆదేశించారు. కానీ తహశీల్దార్ ఉన్న తాధికారి మాత్రం ఈ వ్యవహారం తనకు అనుకూలంగా మార్చుకుంటున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఈ వ్యవ హారంఅంతాబయటిదళారులవ్యక్తులతో క్షేత్రస్థాయి అధికా రి లావాదేవీలు జరిపారు. ఉద్దేశ్యపూర్వకంగా జయమ్మ పేరును ఆన్‌లైన్‌లో ఎక్కించకుండా కాలయాపన చేస్తూ సురేష్‌రెడ్డి అను వ్యక్తికి హైకోర్టుకు వెళ్లేందుకు అవకాశం ఇస్తున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఇలా ఆయన హైకోర్టుకు వెళ్లిన తర్వాత భూబాధితులను పిలపించి పంచాయతీ చేసి సెటిల్‌మెంట్ చేస్తున్నట్టు తెలుస్తోంది. ఇలా ప్రతి భూవ్యవహారంలోనూ దళారులను అడ్డుపెట్టు కుని క్షేత్రస్థాయి పైఅధికారి, ఉన్నతాధికారి ఇద్దరూ బాధితులకు నిలువునా అన్యాయం చేస్తున్నట్టు బాధితులు వాపోతున్నారు. చియ్యేడు గ్రామ విఆర్‌వో బాధితుల పక్షాన నిలబడకుండా వారికి వ్యతిరేక వ్యక్తికి అన్ని విధాలా సహకరిస్తున్నట్టు తెలుస్తోంది. ఇద్దరు ఒకే సామాజిక వర్గం కావడంతో బాధితులకు అన్యాయం చేస్తున్నట్టు ఆరోపిస్తున్నారు. ఇలాంటి వ్యవహారాల సమస్యలు వందల్లో ఫైళ్లు ఉద్దేశ్యపూర్వకంగా పెండిరగ్‌లో పెట్టినట్టు తెలుస్తోంది. ఎవరైతే డబ్బులు ముట్టచెబుతారో వారి పనులు చేయడం, పైసలు ఇవ్వని పేదల ఫైళ్లు మాత్రం కాలయాపన చేస్తూ ఉన్నతాధికారులకు పక్కదారి పట్టిస్తున్నారు. అనంతపురం రూరల్ కొడిమి గ్రామం సర్వే నెంబరు 136 సర్వే నెంబరులో 2017 సంవత్సరంలో ఓ మాజీ సైనికునికి ప్రభుత్వం ఐదు ఎకరాల భూమిని ఇచ్చింది. ఈ భూమిని ఓ భూస్వామి ఆక్రమించాడు. ఈ సమస్యపై బాధితుడు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశాడు. కబ్జాచేసిన భూస్వామి తహశీల్దార్ కార్యాల యంలోని ఓ అధికారికి రూ.15లక్షలపైనే ముట్టచెప్పి తనకు అనుగుణంగా రిపోర్టులను రాయించుకున్నట్టు సమాచారం. గతంలో ఈ మాజీ సైనికుని భూసమస్యపై అప్పటి జాయింట్ కలెక్టరు ఢల్లీరావునే నేరుగా తహశీల్దార్ కార్యాలయానికి వచ్చారు. బాధితునికి న్యాయం చేయాలని ఆదేశించారు. కానీ ప్రస్తుతం ఆ పరిస్థితి భిన్నంగా ఉంది. ఆ మాజీ సైనికుడు ప్రతి రోజూ కార్యాలయానికి రావడం, తహశీల్దార్ ఏదోఒకటి చెబుతూ ఆయనకు పంపిస్తుం డడం ఆనవాయితీగా జరుగుతోంది. ఇంత వరకు ఆ సమస్య ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. త్వరలో భూమిని కబ్జా చేసిన వ్యక్తి హైకోర్టుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నట్టు సమాచారం. ఇలా ప్రతి సమస్య ఉన్నతాధికారి ఉద్దేశ్యపూర్వకంగా పక్కదారి పట్టిస్తున్నట్టు తెలుస్తోంది. కందుకూరు గ్రామంలో రాఘవేంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్‌ఫార్మసీ ఇంజినీరింగ్‌కాలేజీ ఎదురుగా ఉన్న ప్రభుత్వ భూవ్యవహారంలో సుమారు 11 లక్షల రూపాయలపైన చేతులుమారినట్టు సమాచారం. ప్రభుత్వ భూమిని అమ్మడం, కొనడం నేరం. అయితే గత తహశీల్దార్లు కొన్న వ్యక్తుల పేర్ల మీద ఆన్‌లైన్‌లో ఎక్కిం చారు. ప్రస్తుతం ఆ భూమిని కొనుగోలు చేసిన వ్యక్తులు వ్యవసాయ భూమిని వ్యవసాయేతర భూమిగా మార్చేం దుకు, ఆన్‌లైన్‌లో పేరు నమోదు చేసేందుకు సుమారు 11 లక్షల రూపాయలు ముట్టినట్టు ఆరోపణలున్నాయి.

**ఆగని క్షేత్రస్థాయి పైఅధికారి ఆగడాలు..** తహశీల్దార్ కార్యాలయంలో ఓ క్షేత్రస్థాయి పైఅధికారి ఆగడాలకు అంతేలేకుండా పోతోందని పలువురు బాధితులు వాపోతున్నారు. ఇప్పటికే ఆయనపై ఎసిబి అధికారుల నిఘా ఉన్నట్టు విశ్వసనీయ సమాచారం. రెండు సార్లు ఎసిబి అధికారుల నుంచి తప్పించుకున్నట్టు ఆ కార్యాలయ అధికారులు బహిరంగంగా చర్చించుకుంటున్నారు. ప్రతి పనికీ ఓ రేటుతో అందినంత దోచుకుంటున్నారే ఆరో పణలు ఉన్నాయి. ఫ్యామిలీ సర్టిఫికేట్, కారుణ్య నియామకాలకు ఇచ్చే సర్టిఫికేట్, కేసులకు సంబంధించిన క్షేత్రస్థాయి విచారణ రిపోర్టు ఇలా ఏద్కెనా సరే పైసలిస్తేనే పని చేస్తున్నారు. ప్రతి రెవెన్యూ గ్రామాల్లో కొంత మంది అధికార, ప్రతిపక్ష నాయకులను దళారులుగా నియమించుకుని వారితో లావాదేలవీలు జరుపుతున్నట్టు తెలుస్తోంది. ఉదాహారణకు... కురుగుంట్ల పరిధిలో ఒక పొలం వ్యవహారాలకు సంబంధించి వైసిపి నాయకున్ని అడ్డుగా పెట్టుకుని క్షేత్రస్థాయి పైఅధికారి వ్యవహారం నడి పారు. ఇందులో సుమారు 6 లక్షల రూపాయల వరకు ముట్టినట్టు సమాచారం. సమస్య పరిష్కారం కాకపోవడం తో బాధితుడు తిరగబడ్డాడు. దీంతో క్షేత్రస్థాయి పై అధికారి తప్పంతా వైసిపి నాయకుని మీద నెట్టి తప్పిం చు కుంటున్నట్టు విశ్వసనీయ సమాచారం. ఎప్పుడూ కార్యా లయంలో ఉండకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకు సంబంధించిన వివిధ రకాల ఫైళ్లన్నీ ఇష్టానుసారంగా ఎక్కడపడితే అక్కడ పడేస్తుం డడంతోప్రజలుతీవ్రఇబ్బందులు పడుతున్నారు. క్షేత్రస్థాయి పైఅధికారి చిక్కడ, దొరకడు అన్న చందంగా మార డంతో... ప్రజలు తమ అవసర నిమిత్తం దళారులను ఆశ్ర యించి డబ్బులు ఇచ్చి పనులు చేయించుకుంటున్నారు.

**ప్రజాసమస్యలను తక్షణమే పరిష్కరిస్తాం : కేశవనాయుడు, అనంతపురం ఆర్డీవో**

రెవెన్యూ పరిధిలో ఉండే ప్రతి సమస్యనూ వెంటనే పరిష్కరిస్తాం. తహశీల్దార్ కార్యాలయాల్లో సమస్యలు పరిష్కారం కాకుంటే తమను ఫిర్యాదు చేయవచ్చు. కొడిమి గ్రామం సర్వే నెంబరు 136లో మాజీ సైనికునికి ఇచ్చిన భూమిపై, కబ్జాపై విచారణను జాయింట్ కలెక్టరుకు పంపించాం. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బాధితునికి న్యాయం చేస్తాం. చియ్యేడు గ్రామానికి చెందిన సర్వే నెంబరు 246-1ఏ లోని 1.07 ఎకరాల సమస్యను కూడా పరిశీలించి చట్టపరిధిలో బాధితునికి న్యాయం చేస్తాం. తహశీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టరు మీద అనేక ఆరోపణలు వచ్చాయి. వాటిపై కలెక్టరుకు కూడా నివేదిక పంపించాం. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సహించం. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం.

# షైనింగ్ స్టార్స్ స్ఫూర్తిదాయకంగా నిలవాలి




ఎన్నో కష్టాలు ఎదుర్కొని సాధనలో చేయాలని పలువురు దృకృథంతో విద్యార్థులు ఉన్నారన్నారు. పరీక్షలలో మంచి మార్కులను తెచ్చుకొని షైనింగ్ స్టార్స్ గా నిలిచారన్నారు. ఇంతవరకు చేసిన దానికి నేడు సన్మానిస్తుంటే, రాబోయే రోజుల్లో మీరు ఏం చేస్తారనేది కూడా ముఖ్యమన్నారు. విద్యార్థులు అంతా వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు చెప్పారని, తల్లిదండ్రులు కూడా మీ పిల్లలు భవిష్యత్తులో ఏం కావాలని అనుకుంటున్నారో ఆ కలలు నిజం కాగలవన్నారు.డ్రీమ్ వాల్ కు సంబంధించి చాలామంది సాఫ్ట్వేర్ ఇంజనీర్లు, ఐఏఎస్ అధికారి, ఐపీఎస్ అధికారి, కంపెనీకి సీఈవో కావడం లాంటివి పెట్టారని, పిల్లలు వినూత్నంగా వివిధమైన ఆలోచనలను చేయాలన్నారు. వాస్తవికత, సృజనాత్మకత అనేది చాలా ముఖ్యమని, అందరూ ఒకే బాటలో కాకుండా తమ ప్రత్యేకత ఏంటి అనేది ఆలోచించాలన్నారు. గ్రూప్స్, ఇతర పోటీ పరీక్షలకు సంబంధించి టీచర్లను ఏర్పాటు చేసి శిక్షణ కార్యక్రమం నిర్వహించే ప్రయత్నం చేస్తామన్నారు. ఆడపిల్లలు బాగా చదవాలన్నది ఎమ్మెల్యే ఆలోచనయని అన్నారు. మంత్రి నారా లోకేష్ కొత్త ఆలోచనలతో ఉన్నారని, పాఠశాలల రేషనలైజేషన్ ఎక్సర్సైజ్ పూర్త యిందని, బదిలీలు కూడా జరుగు తున్నాయన్నారు. డీఎస్సీ పరీక్షలను కూడా ప్రభుత్వ మొదలు పెట్టిందని, జిల్లాలో పరీక్షలు జరుగుతున్నాయన్నారు. పాఠశాలల్లో అదనపు తరగతి గదులు ఏర్పాటు చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖలో ప్రొడక్టివిటీ, క్వాలిటీ ఆఫ్ ఎడ్యుకేషన్ బాగుండాలని చర్యలు తీసుకోవడం జరుగుతోందన్నారు. విద్యాశాఖ అధికారులు కలిసికట్టుగా పని చేయాలన్నారు. షైనింగ్ స్టార్స్ ఇతర పిల్లలకు ఒక దిక్సూచిగా, గైడింగ్ స్టార్స్ గా ఉండాలన్నారు. ఇప్పుడు టెక్నాలజీ మీ చేతిలో ఉందని, సమయం కూడా తగినంత ఉందన్నారు. సమయాన్ని ఏం చేయాలో అర్థం కాక ఫోన్ చూడడం జరుగుతుందని, ప్రతి ఒక్కరూ ఫిజికల్ యాక్టివిటీలు, యోగా చేయాలన్నారు. సమయాన్ని దుర్వి నియోగం చేసుకోరాదన్నారు. అందరూ దినచర్య, టైం టేబుల్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. డాక్యుమెంటరీలను చూస్తే ఐఏఎస్ అవుతారని, సోషల్ మీడియాలో గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, రాష్ట్ర ముఖ్యమంత్రిని, ప్రధానమంత్రిని ఫాలో కావాలన్నారు. ప్రతి ఒక్కరూ తమ డైరెక్షన్ సరిదిద్దుకోవాలని సూచించారు.రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారన్నారు. ఇందుకు ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఇంతకు ముందు ఎప్పుడూ లేని విధంగా పదవ తరగతి, ఇంటర్ లో మంచి మార్కులు వచ్చిన వారిని గుర్తించి షైనింగ్ స్టార్స్ కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేశారు. కొంతమంది పిల్లలు తమ తండ్రులు చనిపోయినా తమ మేనమామ, ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో చదువుకుంటు న్నామని తెలపడం పట్ల చాలా బాధ కలుగుతోందన్నారు. తమ పిల్లలు కూడా వాళ్ల నాన్న చనిపోయినా కూడా అత్తమామల వల్ల డాక్టర్లు, ఇంజనీర్లు అయ్యారని, తండ్రి చనిపోతే చదవడం చాలా కష్టమన్నారు. విద్యార్థులు వెనుకడుగు వేయకుండా బాగా చదువుకుని పేరు ప్రతిష్టలు తీసుకు రావాలన్నారు. విద్యార్థులు ఎవరూ ఎవరూ సెల్ ఫోన్ లను వాడరాదని, అమ్మాయిలు అబ్బాయిలకు ధీటుగా చదువుకొని ముందుకు సాగాలన్నారు. విద్యార్థుల సమస్యలను తమ ప్రభుత్వం పరిష్కరిస్తుందన్నారు..ఈ సందర్భంగా పలువురు విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు మాట్లాడుతూ షైనింగ్ స్టార్స్ కింద సన్మానించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం షైనింగ్ స్టార్స్ కింద 184 మంది 10వ తరగతి విద్యార్థులకు, 35 మంది ఇంటర్ విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి ఒక మెడల్, సర్టిఫికెట్, 20 వేల రూపాయల చొప్పున చెక్ లను జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే అందజేసి వారిని సన్మానించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులతో జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే గ్రూప్ ఫోటో దిగారు. తదనంతరం విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ భోజనం చేశారు.కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కొండన్న, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ కేఎల్ఎన్.మూర్తి, కురబ సంఘం డైరెక్టర్ కాటమయ్య, రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్, ఆర్డీఓ కేశవనాయుడు, డిఈఓ ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఏపిసి శైలజ, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, ఆయా శాఖల అధికారులు, ఎంఈఓలు, విద్యార్థినీ విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ఆయా శాఖల, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తన్మయి హత్యకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలి

వెళ్లి జిల్లా ఎస్.పిని కలిశారు. జరిగిన సంఘటనకు కారకులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా యస్.పిని కోరారు. ఆయనకు మెమరాండం అందించారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ చిన్న పిల్లల మొదలుకొని ముసలివారి వరకు రాష్టంలో ఎన్నో అత్యాచారాలు, అఘాయిత్యాలు, ఆరాచకాలు వంటి సంఘటనలు జరుగుతున్నాయన్నారు., రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళలపై హత్యాచారాలు మితిమీరాయన్నారు. మహిళలకు భద్రత కల్పిస్తామని ఉన్నత స్థానం కల్పిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు, హోం శాఖ మంత్రి అనితలు పలు సందర్భాలలో తెలియజేసారన్నారు.. అదేవిధంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళల విషయంలో ఎవరు తప్పు చేసినా వదలకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పుడు తన్మయ విషయంలో ఎవరు భాద్యత వహిస్తారని ఆమె ప్రశ్నించారు.వారి తల్లితండ్రుల కడుపుకోతని ఎవరు తీరుస్తారన్నారు. తన్మయి దారుణ హత్యకు కారకులైన వారిని వదలకుండా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన భాద్యత కూటమి ప్రభుత్వంపై ఉందన్నారు.లేకుంటే వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ తరపున భాదిత కుటుంబం తరపున ఎంతటి పోరాటానికైనా తాము సిద్ధమని ఆమె తెలియజేశారు. కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయరు మహమ్మద్ వసీం, డిప్యూటి మేయరు వాసంతి, కార్పొరేటర్లు, వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాళ్లు, సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

- యోగాంధ్రను విజయవంతం చేయాలి - జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్






**పుట్టపర్తి , జూన్ 9 మనంన్యూస్ :** 2047 సంవత్సరం నాటికి ఆరోగ్యకంమైన ,సంపన్నమైన సంతోషకరమైన, ఆరోగ్య ఆంధ్ర ప్రదేశ్ ను తీర్చిదిద్దడమే రాష్ట్రప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్ తెలిపారు. అలాగే జిల్లాలో యోగాంధ్ర కార్యక్రమాలను విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.11 వ అంత ర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా సోమవారం ఉదయంయోగాంధ్రఅవగాహన మహా ర్యాలీ ని జిల్లా కలెక్టర్ టి.ఎస్ .చేతన్ , జిల్లా ఎస్పీ వి.రత్న సంయుక్తంగా జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గత మే నెల21 నుండి జూన్ 21న రానున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం వరకు జిల్లాలోని పుట్టపర్తి,లేపాక్షి,కదిరి ,ధర్మవరం ప్రాంతాలలో పర్యాటక యోగమాసోత్సవాల కార్యక్ర మాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నిష్ణాతులైన యోగా శిక్షకుల ఆధ్వర్యంలో యోగాసనాలు ప్రతిరోజు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల నుండి కూడా భారీ స్పందన లభిస్తోందని కలెక్టర్ తెలిపారు. సమాజంలోనిప్రతి ఒక్కరు ఇదే స్ఫూర్తితో రానున్న ప్రపంచ యోగా దినోత్సవం లో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రమైన పుట్టపర్తి తో పాటు కదిరి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం, లేపాక్షి లోని వీరభద్ర స్వామి, నంది విగ్రహం పర్యాటక ప్రాంతంవద్ద కూడా కార్యక్రమాలు జరిగాయని కలెక్టర్ తెలిపారు. యోగావల్లమానసిక ప్రశాంతత సాధ్యమవుతుందన్నారు. ప్రతి కుటుంబంలోనిప్రతి మనిషి కనీసం ఒక గంట సమయాన్ని యోగా కోసం కేటాయిస్తే ఎలాంటి అనారోగ్యాలకు గురికాకుండా ఆరోగ్యవంతులుగా ఉంటారని తెలిపారు. యోగాను జీవితంలో ఒక భాగంగా అలవర్చుకోవాలని కలెక్టర్ సూచించారు. జూన్ 13న ధర్మవరంలో బ్యాంకర్లు, ఉద్యోగులు తదితరులు పెద్ద ఎత్తున యోగా కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా మండల స్థాయి నుంచి సచివాలయ స్థాయి వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ జరిగిందని స్వచ్ఛందంగా ప్రజలు, విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థలు, ఉద్యోగులు ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలోఎంతోఉత్సాహంగా భాగ స్వాములు అవుతున్నట్లు జిల్లాకలెక్టర్ తెలిపారు. విశాఖపట్నంలో జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం ప్రధాని మోదీపాల్గొనడంజరుగుతుందని అదే రోజున జిల్లాలో కూడా పెద్ద ఎత్తున యోగా దినోత్సవ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.అంతకుముందు జిల్లా ఎస్పీవి.రత్న మాట్లాడుతూ యోగాంధ్ర మాసోత్సవాల భాగంగా జరిగే కార్యక్రమాలలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయంతో చేయాలని కోరారు. ప్రతిరోజు యోగా చేయడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతులుగా ఉండేఅవకాశంఉంటుందన్నారు. సమాజంలో ప్రతి ఒక్కరు యోగాను అలవాటు చేసుకుని ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో పుట్టపర్తి ఆర్డిఓ సువర్ణ, డీఎస్పీ విజయ కుమార్ ,డిఆర్డిఎ పిడి నరసయ్య,మున్సిపల్ చైర్మన్ తుంగ ఓబుళపతి, జిల్లా ప్రభుత్వ శాఖల అధికారులు, విజ్ఞాన్ నర్సింగ్ అకాడమీ విద్యార్థులు, మెప్మా, పర్యాటక శాఖ, పలువురు స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు. పుట్టపర్తి హనుమాన్ దేవాలయం నుండి బయలుదేరిన యోగా మహా ర్యాలీ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగింది. అలాగే ఆర్కే బీచ్ చిత్రావతి రహదారిలోయోగాప్రాధాన్యతపై వ్యాసరచనల పోటీలు నిర్వహించారు

# మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధించాలి

- మైనర్ బాలిక కుటుంబానికి న్యాయం చేయాలి - జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్ - మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి



**పుట్టపర్తి జూన్ 09 మనంన్యూస్ :** మైనర్ బాలికపై జరిగిన ఘటన చూస్తుంటే...అంబేద్కర్ రాసిన రాజ్యాంగమా... రెడ్ బుక్ రాజ్యాంగం అమలవు తుందా...?దుర్మార్గపు ప్రపంచమా అనేది సత్యసాయి జిల్లా రాప్తాడు నియోజకవర్గం ఏడురాళ్లపల్లిలో జరిగిన దళిత బాలికపై ఆరు నెలలుగా 16 మంది యువకులు అత్యాచార ఘటన పై సోమవారం జిల్లా ఎస్పీ ని కలిసి నిందితుల మీద కఠినంగా కేసు నమోదు చేయాలని శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఉషాశ్రీ చరణ్, రాప్తాడు మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి కోరారు .ఈ సందర్భంగా పుట్టపర్తి లోని ఎస్పీ కార్యాలయం ఎదుట విలేకరుల సమావేశంలో ఉషశ్రీ చరణ్ మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గం రామగిరి మండలం ఓ గ్రామంలో మైనర్ బాలికపై జరిగిన ఘటన చూస్తుంటే.... ఇది అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అమలవుతున్న రాష్ట్రమా.. .లేకపోతే...? రెడ్ బుక్ రాజ్యాంగం అమలవుతున్న దుర్మార్గపు ప్రపంచమా అనేది తేలడం లేదని , ఏడు గురాళ్లపల్లి గ్రామంలో జరిగిన దళిత మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడినఒక దుర్మార్గుడు ఆ బాలికను బెదిరించి లొంగదీసుకుని వీడియో తీసి...ఆ వీడియోను బయటకు పెడతానంటూ బెదిరించి బలత్కారం చేశాడని,అంతటి ఆగకుండా ఆ వీడియో చూపించి బ్లాక్‌మెయిల్ చేసి 14





మంది మైనర్ బాలికపై ఘోరంగా అత్యాచారం చేశారని, చివరకు వీడియో తీసిన వాడి తండ్రి కూడా ఆబాలికపై కన్నేసి బలత్కరించాడని,. ఏడాదికాలంగా ఆ అమ్మాయిని చిత్రవదలకు గురి చేశారని, చివరకు న్యాయం కోసం పెద్దమనుషుల వద్దకు పంచాయితీ కోసం వెళితే ఆ పెద్దమనుషులు కూడా గద్దల్లా ఆ బాలికను బలత్కరించారని, ఇంతటి నీచమైన నిందితులని ప్రత్యేకంగా దర్యాప్తు చేయించి యావజ్జీవ కారాగార శిక్షపడే విధంగా శిక్షించి బాధితులకు న్యాయం చేయాలని, వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ చరణ్ రాప్తాడు మాజీ శాసనసభ్యులు తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి జిల్లా ఎస్పీ రత్న ను కోరారు..

# గాలి వానకు నేలకొరిగిన బీర

- కోతకు దగ్గర్లో ఉన్న బీర పంట
- అనుకోకుండా గాలి,వాన ఏకమవడంతో
- 5 లక్షల వరకు పంట నష్టం



**బెలుగుప్ప జూన్ 9 మనంన్యూస్** : గత రెండు రోజులుగా కురిసిన వర్షాలకు వీచిన గాలులకు ఐదు ఎకరాలలో ఉన్న బీరప్పంట మొత్తం నేల కొరకడం జరిగింది. కోత దశకు దగ్గరలో ఉన్న పంట నేలపాలు కావడంతో ఆ రైతు ఐదు లక్షల వరకు పంట నష్టపోవడం జరిగింది. వివరాల్లోకి వెళితే బెలుగుప్ప మండల కేంద్రానికి కూత వేట దూరంలో ఉన్న బెలుగుప్ప తాండాకు చెందిన ఉమ్లా నాయక్ అనే రైతు గత 50 రోజుల క్రితం 5 ఎకరాలలో బీర పంట సాగు చేశారు. ఎకరాకు లక్ష రూపాయలు పెట్టుబడితో 5 ఎకరాలకు ఐదు లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి బీర పంటను సాగు చేయడం జరిగింది. అయితే గత రెండు రోజుల నుండి కూసున్న భారీ వర్షాలకు వీచిన గాలులకు కోత దశకు దగ్గరలో ఉన్న బీరపంట మొత్తం నేల మీద పడిపోవడం జరిగిందని ఆ రైతు కన్నీటి పర్యవంతమయ్యారు. ఇక నాలుగైదు రోజుల్లో పంట కోతకు సిద్ధంగా ఉందని ఉన్నఫలంగా ఎలా జరగడంతో తనకు ఏం చేయాలో దిక్కుతోచడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కావున ప్రభుత్వం పంట నష్టపోయిన తనను ఆదుకోవాలని ఆయన అధికారులకు విన్నవించుకోవడం జరిగింది.

# గుత్తిలో యోగ దినోత్సవ వేడుకల ర్యాలీ



**గుత్తి రూరల్ జూన్ 09 మనంన్యూస్** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గుంతకల్ నియోజకవర్గ శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం సూచనలతో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా యుద్ధరీతిలో అమలుపరుస్తున్న యోగా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రతి సచివాలయ పరిధిలో ప్రతి ఇంటి యందు యోగా వలన లాభాలు, ఆరోగ్యము, ఆయుష్షు పెరుగుదలలో యోగా ప్రాముఖ్యాన్ని ర్యాలీ ద్వారా సోమవారం మున్సిపల్ కమిషనర్ జబ్బర్ మియా ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. వారు మాట్లాడుతూ ఈనెల 21వ తేదీన జరిగే ప్రపంచ యోగా దినోత్సవ కార్యక్రమంలో ప్రజలందరూ పాల్గొనేలా వారి ఆధార్ ద్వారా రిజిస్ట్రేషన్ నిర్వహించి సచివాలయ సిబ్బంది, మాస్టర్ ట్రైనర్ల ద్వారా యోగా శిక్షన ఇప్పిస్తూ, మండల స్థాయిలో , మునిసిపాలిటీ స్థాయిలో కంపిటిషన్లు నిర్వహిస్తున్న తీరును ప్రజలందరికీ తెలియజేసేలా ర్యాలీలు చేపడుతున్నామని మునిసిపల్ కమీషనర్ బి.జబ్బార్ మియా, టి.డి.పి పట్టణ అధ్యక్షులు యం.కె చౌదరి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీమేనేజర్‌రాంబాబు,17వవార్డుఇన్‌ఛార్జ్‌భాషా,టిడిపినాయకులు, కార్యకర్తలు,సచివాలయసిబ్బంది,మెప్మాఅధికారులు, ఆర్.పి.లు, మహిళా సంఘాల సభ్యులు,వివిధపాఠశాలలవిద్యార్థులు,వార్డులప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఫిర్యాదుల పరిష్కారంలో జాప్యం చేయకండి

- జిల్లా ఎస్పీ వి.రత్న - జిల్లా ఎస్పీ నిర్వహించిన పిజిఆర్ఎస్ కార్యక్రమానికి 80, పిటీషన్లు





**పుట్టపర్తి జూన్ 9 మనం న్యూస్** : జిల్లా ఎస్పీ వి.రత్న సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "కార్యక్రమానికి80,పిటీషన్లు వచ్చాయి. జిల్లా నలమూలల నుంచి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించారు. పిటీషనర్లతో ముఖాముఖి మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొని, వారి ఫిర్యాదులను క్షుణ్ణంగా పరిశీలించారు. కుటుంబ కలహాలు, రస్తా వివాదాలు, భర్త/అత్తారింటి వేధింపులు, భూ-ఆస్థి వివాదాలు, తదితర సమస్యలపైఫిర్యాదుదారులుస్వేచ్ఛగావిన్నవించు కున్నారు. సదరు సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్ట పరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు. సదరు పిటీషన్లపై తీసుకున్న చర్యలకు సంబంధించిన నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని సూచించారు. వికలాంగులు, వృద్ధులు,మహిళల ఫిర్యాదులకు మొదట ప్రాధాన్యతనిస్తూ సత్వరమే సమగ్ర విచారణ జరిపి, వారి సమస్యలను పరిష్కరించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎస్పీ తో పాటు డీఎస్పీలు విజయకుమార్, ఆదినారాయణ , లీగల్ అడ్వైజర్ సాయినాథ్ రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు

# పురం వ్యవసాయ మార్కెట్ యార్డు రూపురేఖలు మారుస్తాం



**హిందూపురం జూన్ 09 (మనంన్యూస్) :** శాసనసభ్యులు పద్మభూషణ్ నంద మూరి బాలకృష్ణ ఆధ్వర్యంలో హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డురూపురేఖలుమారుస్తామనిమార్కెట్యార్డ్ నందు మౌలిక సదుపాయాలు కల్పిస్తూ రోడ్లు డ్రైనేజీలు నిర్మాణం చేపడతామని అలాగే రైతులకు వ్యాపారు లతో సమన్వయపరిచి ఎటువంటి సమస్య లేకుండా చూస్తామని మార్కెట్ యార్డ్ చైర్మన్ అశ్వర్త నారాయణరెడ్డి, సమన్వయకర్త శ్రీనివాసరావు, మున్సి పల్ చైర్మన్ డి.ఈ రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం మార్కెట్ యార్డ్ నందు మండి మర్చంట్నూతన మార్కెట్ చైర్మన్ అశ్వర్థనారాయణ రెడ్డి డైరెక్టర్ల తో సమావేశం నిర్వహించారు. చైర్మన్ డైరెక్టర్లకు మండి మర్చంట్ అసోసి యేషన్ అధ్యక్షులు కెపి శ్రీకాంత్ మరియు కమిటీ సభ్యులు ఘనంగా సన్మా నించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ కార్యదర్శి చంద్రమౌళి, వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ భేవనహల్లి ఆనంద్, కౌన్సిలర్ రాఘవేంద్ర ,వైస్ చైర్మన్ బాలచంద్ర నాయక్,డైరెక్టర్లు వెంకటలక్ష్మి, మాలక్క, మండి మర్చంట్ అసోసి యేషన్ నాయకులు శ్రీకాంత్ గురు శ్యాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్స్ అవార్డుల పంపిణీ



**బెలుగుప్ప జూన్ 9 మనం న్యూస్ :** అనంతపురం జిల్లాలో నిర్వహించిన షైనింగ్ స్టార్స్ ఉత్సవంలో భాగంగా జిల్లా నుంచి ఎంపికైన విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మరియు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత జిల్లా విద్యాశాఖ అధికారి ఎం. ప్రసాద్ బాబు ఇతర అధికారుల చేతుల మీదుగా విద్యార్థులకు బహుమతులను మరియు ప్రశంసా పత్రాలను అందజేయడం జరిగినదిని శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ కరెస్పాండెంట్ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఇందులో భాగంగా బెలుగుప్ప మండల కేంద్రంలో గల " శ్రీ శ్రీనివాస విద్యానికేతన్ పాఠశాల నందు పదవ తరగతి చదివిన పాఠశాల విద్యార్థులు వై.లావణ్య కెబి పునీత్కుమార్ నాయక్లు ఏకంగా ఇద్దరు విద్యార్థులు షైనింగ్ స్టార్ అవార్డుకు అర్హతసాధించడం జరిగినది. ఈ ఇద్దరి విద్యార్థులకు జిల్లా కలెక్టర్ మెజిస్ట్రేట్ వినోద్ కుమార్ చేతుల మీదుగా విద్యార్థులకు అవార్డు ప్రశంసా పత్రాన్ని విద్యార్థులకుఅందజేసివారినిఅభినందించడంజరిగినది. ఈ అవార్డు సాధించిన విద్యార్థులనుపాఠశాల కరస్పాండెంట్ వేముల శ్రీనివాసులు అధ్యాపక బృందం విద్యార్థులకుపాఠశాలతరపునప్రత్యేకఅభినందనలుతెలియజేయడం జరిగింది.

# మహిళా సంఘం సభ్యులకు జీవనోపాదుల మీద శిక్షణ కార్యక్రమం

**కుందుర్పి,జూన్ 9,మనంన్యూస్ :** కుసుమగిరి ఉత్పత్తిదారుల కంపెనీ లిమి టెడ్ వారి ఆధ్వర్యంలో మహిళా సంఘం సభ్యులకు జీవనోపాదుల భాగంగా సృష్టి సమృద్ధి మహిళా అభివృద్ధి ఫౌండేషన్, డిజిటల్ గ్రీన్ సంస్థ వారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం సోమవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిజిటల్ గ్రీన్ సభ్యులు యశోద, సృష్టి సమృద్ధి ఫౌండేషన్ సభ్యులు చూడమని, చంద్రకళ పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి డైరెక్టర్ ఎం వి లక్ష్మీపతి అధ్యక్షత వహించగా మహిళలు ఆర్థికంగా అన్ని రంగాలలో ఎదగాలని సభ్యులు సూచించారు ఈ శిక్షణ కార్యక్రమంలో భాగంగా అగం వత్తులుతయారీ,సోపులుతయారీ, క్యాండిల్స్ తయారీ ఎంబ్రాయిడింగ్ తదితర వాటిపై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీఈవో నరసింహమూర్తి, ఫీల్డ్ అసిస్టెంట్లు, నాగభూషణం, ఆంజనేయులు, లోకేష్, వివిధ గ్రామాల నుండి మహిళా సంఘం సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా మడకశిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ పాలకవర్గం ప్రమాణ స్వీకారోత్సవం

- ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే,మాజీ ఎమ్మెల్సీ టిడిపి జిల్లా కన్వీనర్లు





**మడకశిర,జూన్ 09,మనంన్యూస్:** మడకశిర వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకా రోత్సవంను ఘనంగా నిర్వహించారు. మడకశిర పట్టణంలోని,హిందూపురం రోడ్డులో గల వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణంలో కమిటీ నూతన చైర్మన్ గా గురుమూర్తి స్వామి, వైస్ చైర్మన్ గా మడకశిర పట్టణం టిడిపి కన్వీనర్ దివంగత వాల్మీకి మనోహర్ భార్య శ్రీమతి శ్రీదేవిలతో పాటు 13మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే ఎంఎస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,జిల్లా టిడిపి కన్వీనర్ ఆంజినప్ప,రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి,రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ వివిం పాండు రంగప్ప తదితరులు హాజరయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో మడకశిర వ్యవసాయ మార్కెట్ నూతన పాలకవర్గం సభ్యులు మార్కెట్ యార్డ్ అభివృద్ధి కోసం కృషి చేయాలని, నియోజకవర్గంలోని రైతులు పండించిన చింత, వేరుశెనగ, వక్క, మిర్చి, తదితర పంటలకు స్థానికంగానే మార్కెటింగ్ సౌలభ్యం కల్పించి మార్కెట్ యార్డ్ అభివృద్ధి చెందే విధంగా కృషి చేయాలని సూచించారు. కూటమి ప్రభుత్వంలో నిబద్ధతకు పెద్ద పీఠ వేస్తూ పార్టీకి కష్టపడిన నాయకులను గుర్తించి అన్ని కులాలను సమీకరించి కులాల వారిగా పదవులను పంచడం జరిగిందన్నారు. 40 సంవత్సరాల పార్టీకి నిబద్ధతతో కష్టపడిన నాయకునికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో, యువ నాయకులు నారా లోకేష్ బాబు ఆలోచన దక్షతతోమడకశిర మార్కెట్ యార్డ్ చైర్మన్ గా గురుమూర్తినీ ఎంపిక చేయడం హర్షించదగ్గ విషయ మన్నారు. అదేవిదంగా వైస్ చైర్మన్గా మడకశిర పట్టణ టిడిపి అధ్యక్షులు దివంగత వాల్మీకి మనోహర్ భార్య శ్రీదేవిని ఎంపిక చేయ దంసంతోషదాయకమన్నారు. పార్టీని నమ్ముకొని పార్టీకి కష్టపడి పనిచేసిన నాయకులకు,కార్యకర్తలకుప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని చెప్ప డంలో ఎలాంటిసందేహం లేదన్నారు. దీనికి ప్రత్యేక్ష సాక్షి గురుమూర్తి, శ్రీదేవిలని చెప్ప వచ్చన్నారు. సిఎంచంద్రబాబుమడకశిర పర్యటనకువచ్చినప్పుడు అమరా పురం మండలంలో వక్క మార్కెట్ యార్డ్ ఏర్పాటు కోసం ఆమోదం ముద్ర వేశారని, ఇప్పుడునూతనంగాఏర్పడినకమిటీ ద్వారా ఏర్పాటు చేస్తా మన్నారు. మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు,స్థానిక మార్కెట్ యార్డ్ కార్యదర్శి, సిబ్బంది, టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులుపులివెందుల పేర్ల పార్థసారథి రెడ్డి, నియోజకవర్గంలోని పార్టీమం డలకన్వీనర్లుఇద్దరుజడ్పిటిసిసభ్యులు,కౌన్సిలర్లు,క్లస్టర్ఇన్చార్జులు, అన్ని అను బంధ సంఘాల నాయకులు, జనసేన, బిజెపి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినికి సింగింగ్ అవార్డు బహూకరణ

**హిందూపురం జూన్ 09 (మనం న్యూస్) :** 2024-2025 విద్యా సంవత్సరంలో 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కుల సాధించిన (600-589) జీవన అనే విద్యార్థినికి సింగింగ్ అవార్డు (ప్రశంస పత్రం) బహుకరించిన జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఈ సందర్భంగా పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరి రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్రెడ్డి ఆధ్వర్యంలో కొత్తచెరువులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లాలో 10 తరగతి పరీక్ష ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంస పత్రాలు,నగదు రూపేనా



అందించి ప్రోత్సహించారు, ఇందులో భాగంగానే హిందూపురం ప్రాంతానికి చెందిన జీవన అనే విద్యార్థి శ్రీ చైతన్య పాఠశాలలో మంచి క్రమశిక్షణ గల విద్యనభ్యసించి 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో 589 మార్కులతో ఉత్తీర్ణత సాధించింది జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి చేతుల మీదుగా సింగింగ్ అవార్డు,20 వేల రూపాయలు నగదు అందుకుంది, భవిష్యత్తులో ఉన్నతమైన విద్యను అభ్యసించి అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ విద్యార్థినికి అభినందించారు.

# అనంత మెడికల్ కళాశాలలో యోగాంధ్ర : యోగాతోనే ఒత్తిడికి ఉపశమనం

- మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్. మాణిక్యరావు - యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ఇ.బి.దేవి





**అనంతపురం జూన్ 09**
**మనం న్యూస్ ప్రతినిధి :**
ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ పర్యవేక్షణలో మెడికల్ కళాశాల ఆడిటోరియం ఆవరణంలో సోమవారం యోగా ంధ్ర కార్యక్రమం ఘనంగా జరిగింది. మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వివేకానంద యోగ కేంద్ర, జిల్లా ఆయుష్ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వ హించారు. ప్రఖ్యాత యోగ గురువులు ఎర్రంశెట్టి ఆంజ నేయులు, డాక్టర్ రిచారెడ్డి ల ఆధ్వర్యంలో యోగ ప్రోటోకాల్ ఆసనాలను, ప్రాణాయామాలను వైద్య విద్యార్థులు, వైద్యులు, వివేకానంద యోగ కేంద్ర సభ్యులతో యోగా చేయించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్. మాణిక్యరావు మాట్లాడుతూ యోగ ఒత్తిడి ఉపసమనమునకు ఉపయోగ పడుతుం దన్నారు. భారతదేశ వారసత్వ సంపద యోగా అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రపంచంలోని 175 దేశాలు అత్యంత ఘనంగా ఈ నెల 21న అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోబోతున్నాయన్నారు. దీనికి ముందస్తుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు యోగేంద్ర కార్యక్రమం ద్వారా విస్తృతమైన అవగా హనను ప్రజలందరికీ, పల్లె గ్రామాలకు కూడా విస్తరించి యోగతో ఆరోగ్యాన్ని కాపాడుకునేలా చేస్తున్నారని తెలిపారు. జిల్లా వైద్య శాఖ అధికారి యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఈ.బి. దేవి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వి. వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతిరోజు ఒక్కో శాఖ ఆధ్వ ర్యంలో పెద్ద ఎత్తున అనంత నగరంలోని ప్రజలం దరికీ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులకు దీనిపై అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో నేడు ఈ కార్యక్రమాన్ని మెడికల్ కళాశాల ప్రభుత్వ సర్వజన వైద్యశాల సిబ్బంది ఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. హౌస్ సర్జన్ డాక్టర్ యశ్వంతి రాయల్ ప్రదర్శించిన యోగ అభినయాలు అందరిని మంత్రముగ్ధులను చేశాయి. కార్యక్రమంలో మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు, జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ ఈ.బి.దేవి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, సహాయ ఆర్.ఎం.ఓ లు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత, సీనియర్ ప్రొఫెసర్లు డాక్టర్ ఆత్మరామ్, డాక్టర్ కె.ఎల్. సుబ్రహ్మణ్యం, డాక్టర్ మనోరంజన్ రెడ్డి, డాక్టర్ ఉమామహేశ్వరరావు, వివేకానంద యోగ కేంద్ర అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆయుష్ డాక్టర్ లాల్య నాయక్, మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఆదిరెడ్డి, పరదేశి నాయుడు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది యుగంధర్,త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చంద్రబాబు విజన్-2047 యాక్షన్ ప్లాన్ తో రాష్ట్ర భవిష్యత్ మారనుంది





- ఆయన స్ఫూర్తితోనే రాప్తాడు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నా
- సీఎం చంద్రబాబు నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఎమ్మెల్యే పరిటాల సునీత
- రాప్తాడు మండల కేంద్రంలో యోగాంధ్ర ర్యాలీ
- యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలన్న సునీత

**రాప్తాడు, జూన్ 9, మనంన్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని నియోజకవర్గాల్లో చేపట్టిన 2047-విజన్ యాక్షన్ ప్లాన్ రాష్ట్ర భవిష్యత్తును మార్చనుందని.. రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. సోమవారం ముఖ్యమంత్రి చంద్రబాబు స్వర్ణాంధ్ర కార్యాలయాలను వర్చువల్‌గా ప్రారంభించి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో రాప్తాడు ఎంపీడీఓ కార్యాలయం నుంచి ఎమ్మెల్యే పరిటాల సునీత ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ముఖ్యమంత్రి ఇచ్చిన సందేశాన్ని ఆమె అధికారులతో విన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ముఖ్యంత్రి చంద్రబాబు ఎంతో దూర దృష్టితో ఆలోచిస్తున్నారని.. రానున్న నాలుగేళ్లలో అభివృద్ధి ఎలా ఉంటుందో చూస్తార న్నారు. అన్ని నియోజకవర్గాల్లో ఎంఎస్‌ఎంఈ పార్క్‌లుఏర్పాటు చేస్తున్నారని.. అందులో భాగంగా దాదులూరులో ఇప్పటికే ఎంఎస్ఎంఈ పార్కు ప్రారంభించామన్నారు. రాప్తాడు నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేకమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించినట్టు చెప్పారు. వైసీపీ నాయకుల హయాంలో జాకీ పరిశ్రమను కమీషన్ల కోసం వెళ్లగొట్టారని.. ఈ స్థానంలో గార్మె ంట్స్ పరిశ్రమ ను తీసుకు రావాల్సి ఉందన్నారు. అలాగే పేరూరు జలాశయానికి నీరు తీసుకొస్తే.. వ్యవసాయం వృద్ధి సాధించడంతో పాటు పరిశ్ర మలు కూడా వచ్చే అవకాశం ఉందన్నారు. రాప్తా డు నియోజకవర్గం ఎక్కువ భాగం బెంగళూరు జాతీయ రహదారికి ఆనుకుని ఉందని.. రియల్ ఎస్టేట్, వ్యవసాయ రంగాలతోపాటు సోలార్ మరియు ఇతర పరిశ్రమల ఏర్పాటుకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. పీ4 కార్యక్ర మం ద్వారా పేదరిక నిర్మూలనకు చంద్రబాబు కృషి చేస్తున్నారన్నారు. ఆయన స్ఫూర్తితో రానున్న నాలుగేళ్లలో అనేక కార్యక్రమాలు చేపడుతామని ఎమ్మెల్యే సునీత అన్నారు. యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలి.. ఎమ్మెల్యే సునీత పిలుపు : యోగా ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని.. యోగా ద్వారానే సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. యోగాంధ్ర-2025 కార్యక్రమంలో భాగంగా రాప్తాడులో అవగాహన ర్యాలీ నిర్వహించారు. నగరంలో ఎంపీడీఓ కార్యాలయం నుంచి రాప్తాడు మండల కేంద్రంలోని ప్రధాన వీధుల మీదుగా ఈ ర్యాలీ సాగింది. ఈకార్యక్ర మంలోఅధికారులు,స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, టీడీపీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాల మేరకు నెల రోజులపాటు యోగాపైఅవగాహనకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. ఇటీవల చాలా మంది సరైన వ్యాయమం లేక అనారోగ్యం బారిన పడుతున్నారన్నారు. కనీసం రోజులో అరగంట పాటు యోగా చేయడం వలన ఎంతో మానసిక ఉల్లాసం, ఆరోగ్యం ఉంటుందన్నారు.యోగాఅన్నదికేవలంపట్టణాల్లో వినిపిస్తుంటుందని.. కానీ గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించి యోగాతో ఆరోగ్యాన్ని కాపాడుకునేలా చేసేలే ముఖ్యమంత్రి ఈ కార్యక్రమాలు చేయాలని ఆదేశించారన్నారు. విద్యార్థుల దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికి యోగా దైనందిన కార్యక్రమం కావాలని ఎమ్మెల్యే సునీత అన్నారు..

# యోగాతోనే ఒత్తిడికి ఉపశమనం

- గుడిబండలో యోగాంధ్ర భారీ ర్యాలీ - ఎంపీడీఓ డాక్టర్ కేశవ్ రెడ్డి




**గుడిబండ,జూన్ 09,మనంన్యూస్:** యోగాతోనే మనిషి వత్తిడికి ఎంతో ఉపశమనం ఇస్తుందని గుడిబండ ఎంపీడీఓ డాక్టర్ పి.కేశవ్ రెడ్డి తెలిపారు.యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన గుడిబండలో సోమవారం భారీ ఎత్తున యోగాంధ్ర ర్యాలీ నిర్వహించారు. ఎంపీడీఓ కార్యాలయం నుంచి బస్ స్టాండ్ వరకు యోగాంధ్రపట్ల నినాదాలు చేస్తూ ర్యాలీ చేపట్టారు. బస్ స్టాండులో మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ మాగ్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నెల రోజులపాటు మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా మండలస్థాయి,గ్రామస్థాయి యోగా శిక్షణ తరగతులు,యోగాశనలు తదితర కార్యక్రమాలు ద్వారా యోగా పట్ల ప్రజల్లో చైతన్యం తీసుకుని రావడంతో పాటు యోగాతోనే ఆరోగ్యం సాధ్యమవుతుందని స్పష్టంగా వివరించడం జరుగుతుందన్నారు.ప్రభుత్వం ఎంతగానో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా రోజువారి యోగా అభ్యాసం,సీనియర్ సిటీజన్స్ లకు శిక్షణ తదితర ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తున్న విషయం తెల్సిందేనన్నారు.ఈ కార్యక్రమంలో ఇ ఓ ఆర్ డి నాగరాజు నాయక్, గుడిబండ మేజర్ పంచాయతీ కార్యదర్శి రెడ్డి ప్రకాష్,ఏపీఓ శివన్న,సింగల్ విండో సొసైటీ అధికారులు,సిబ్బంది,వెలుగు సిబ్బంది, మండలంలోని కారద్యర్శులు,సచివాలయ సిబ్బంది,ఉపాధి హామీ పథకం సిబ్బంది.అస్పత్రి సిబ్బంది, అంగన్వాడీలు,ఆశా వర్కర్లు,విద్యార్థులు తదితరులు,ప్రజలు పాల్గొన్నారు.

# షైనింగ్ స్టార్ అవార్డు అందుకున్న గుడిబండ ఎంజెపి కళాశాల విద్యార్థిని కవిత బాయి

- ప్రిన్సిపాల్ ప్రసాద్



**గుడిబండ,జూన్ 09,మనంన్యూస్:** ప్రతిభవంత విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న షైనింగ్ స్టార్ అవార్డును గుడిబండ ఎంజెపి జూనియర్ కళాశాల విద్యార్థిని కవిత బాయి అందుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూగుడిబండ మహాత్మా జోతిబా పులే గురుకుల కళాశాల విద్యార్థిని కవితా బాయి ఇంటర్ పరీక్షలో 982 మార్కులు సాధించి షైనింగ్ స్టార్ అవార్డు ఎంపికైన విషయం తెల్సిందేనన్నారు. పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు శ్రీ వేంకటేశ్వర కళ్యాణ మంటపంలో సోమవారం నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో పుట్టపర్తి ఏమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి మెడలో మెడల్ వేసి,జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ చేతులమీదుగా రూ 20వేలు చెక్కును అందుకున్నట్లు అయన తెలిపారు. అదేవిదంగా మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్నారు. ప్రతిభవంత విద్యార్థిని వారు ఘనంగ సత్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చేతన్ మాట్లాడుతూ నాడు తాను కూడా ఒకప్పటి విద్యార్థి నేనని కష్టపడి బాగా చదువుకుని ఐఏఎస్ పూర్తి చేసి నేడు జిల్లా కలెక్టర్ గా విధులు నిర్వహిస్తున్ననన్నారు.ప్రతిభ వంత విద్యార్థులైన మీరు కూడా కష్టపడి బాగా చదువుకుంటూ ఉన్నత స్థాయికి చేరుకుని మంచి పదవులతో సమాజ సేవా చేయాల్సిందిగా అయన అక్కక్షించారు. ఎమ్మెల్యే సింధూర రెడ్డి మాట్లాడుతూ అమ్మాయిలు బాగా చదివి మంచి పదవులు పొంది మీ కాళ్ళ మీద నిలబడి స్వతంత్రంగా జీవిస్తూ తల్లిదండ్రులను, చదువు చెప్పిన గురువులను మరచి పోరాదనీ హితోపదేశం చేసారన్నారు.పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ తాను రాజకీయ నాయకుడిగా మాట్లాడటం లేదని ఒక విద్యా వేత్తగా, ఒక లెక్చరర్‌గా చెబుతున్నామని విద్య ఒక్కటే మనిషిని ఉన్నత స్థాయికి తీసుకు పోతుందని, మంచి గౌరవ మర్యాదలు కల్పిస్తుందని వివరించారు.విద్యార్థిని కవిత బాయితో పాటు కళాశాల ప్రిన్సిపాల్ వారు అభినందించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో కవిత బాయి తండ్రి ఆనంద్ నాయక్, జిల్లా వ్యాప్తంగా పదవ తరగతి, ఇంటర్ తరగతులలో షైనింగ్ స్టార్ కు ఎంపికైన విద్యార్థులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# నేటినుంచి ప్రభుత్వ రాయితీ విత్తన వేరుశెనగ పంపిణీ

- మండల వ్యవసాయ శాఖ అధికారి రాజ్యలక్ష్మీ



**రొళ్ల,జూన్ 09,మనం న్యూస్:** నేడు మంగళవారం 2025 ఖరీఫ్ సీజన్లో వేరుశనగ పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం 40శాతం రాయితీతో సరఫరా చేసిన వేరుశనగ విత్తన కాయలను పంపిణి చేయనున్నట్లు రొళ్ల మండలం వ్యవసాయశాఖ అధికారి రాజ్యలక్ష్మి తెలిపారు.సోమవారం తన కార్యాలయంలో ఏ ఓ మాట్లాడుతూరొళ్ల మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో విత్తన వేరుశెనగ పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. కావున రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులందరూ నేడు రైతు సేవ కేంద్రానికి వెళ్లి విత్తన వేరుశనగ విత్తన కాయలను తీసుకోవాల్సిందిగా ఏఓ తెలిపారు.విత్తనకా యలు కావాల్సిన రైతులందరికి విత్తన కాయలను పంపిణి చేయడం జరుగుతుందని ఏఓ రాజ్యలక్ష్మి తెలిపారు.

# కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అక్రమం

వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

**అనంతపురం, జూన్ 09**
**మనం న్యూస్ ప్రతినిధి :**
సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు అక్రమమని వైఎస్ఆర్‌సీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి అన్నారు. కొమ్మినేని అరెస్టును ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు సోమవారం ఆయన వైసీపీ జిల్లా కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. సాక్షి మీడియా వేదికగా కేఎస్ఆర్ లైవ్ షో ద్వారా ప్రజల సమస్యలను కొమ్మినేని వెలుగులోకి తీసుకు వస్తున్నారని తెలిపారు. రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే కొమ్మినేనిని అరెస్టు చేయించారని ఆయన మండిపడ్డారు. లైవ్ డిబెట్‌లో కృష్ణంరాజు వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తే.. కొమ్మినేనిని అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు. సాక్షి టీవీ డిబేట్‌లో కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలను సాక్షి టీవీ, వైయస్ఆర్‌సీపీ ఖండించడమే కాకుండా తీవ్ర అభ్యంతరం తెలిపిందని ఆయన గుర్తు చేశారు. కానీ చంద్రబాబు రాజకీయ లబ్ది కోసమే ఈ ఘటనను వాడుకుంటున్నారని ఆయన మండిపడ్డారు. చంద్రబాబు సర్కార్ సాక్షి మీడియా పై కక్షసాధింపు చర్యలకు పాల్పడుతోందన్నారు. ఏపీలో పత్రికా స్వేచ్ఛ లేదా? మీడియా గొంతు నొక్కటమే చంద్రబాబు లక్ష్యమా? అని అనంత




వెంకటరామిరెడ్డినిలదీశారు.మహిళలపై అఘాయిత్యాలు జరుగుతున్నా పట్టించుకోని పోలీసులు... కొమ్మినేనివిషయంలో ఆగమేఘాలపై స్పందించడం కుట్రలో భాగమేనని ఆయన పేర్కొన్నారు.

# నేటినుంచి ప్రభుత్వ రాయితీ విత్తన వేరుశెనగ పంపిణీ

- మండల వ్యవసాయ శాఖ అధికారి మంజునాథ్



**అమరాపురం,జూన్ 09,మనం న్యూస్:** నేడు మంగళవారం 2025 ఖరీఫ్ సీజన్లో వేరుశనగ పంట సాగు చేసే రైతులకు ప్రభుత్వం 40శాతం రాయితీతో సరఫరా చేసిన వేరుశనగ విత్తన కాయలను పంపిణి చేయనున్నట్లు అమరాపురం మండలం వ్యవసాయశాఖ అధికారి మంజునాథ్ తెలిపారు. సోమవారం తన కార్యాలయంలో ఏ ఓ మాట్లాడుతూఅమరాపురం మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో విత్తన వేరుశెనగ పంపిణీ కార్యక్రమం చేయడం జరుగుతుందన్నారు. కావున రిజిస్ట్రేషన్ చేసుకున్న రైతులందరూ నేడు రైతు సేవ కేంద్రానికి వెళ్లి విత్తన వేరుశనగ విత్తన కాయలను తీసుకోవాల్సిందిగా ఏఓ మంజునాథ్ తెలిపారు.విత్తనకాయలు కావాల్సిన రైతులందరికి విత్తన కాయలను పంపిణి చేయడం జరుగుతుందన్నారు.

## త్రైత్ర సిద్ధాంత భగవద్గీత ప్రచారం



చెన్నేకొత్తపల్లి జూన్ 9 మనం న్యూస్ : త్రైత్ర సిద్ధాంత ప్రబోధా సేవా సమితి ఇందు జ్ఞాన వేదిక ధర్మవరం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో రామగిరి మండలము నసనకోట, రామగిరి గ్రామాలలో త్రైత్ర సిద్ధాంత భగవద్గీతను గురించి ప్రచారం చేయడం జరిగింది. జూలై నెల పదవ తేదీన ఆషాడ మాసంలో వచ్చే గురుపౌర్ణమికి పురస్కరించుకుని ఈ ప్రచారం నిర్వహిస్తున్నారు. ఇందు జ్ఞాన వేదిక అధ్యక్షులు లక్ష్మీనారాయణ చారి మాట్లాడుతూ గురువు గుణాతీతుడు, పవర్జతుడు, గుణము మలినం లేని వాడే గురువు అని తెలిపారు. ఆషాడ మాసంలో చంద్రుడు గుండ్రంగా పెద్దగా ఉండుటవలన గురు పౌర్ణమిగా నిర్ణయించే సాక్షాత్తు శ్రీకృష్ణుడు మాత్రమే జగద్గురువుగా భావించి గురుపూజ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో త్రైత్ర సిద్ధాంత ప్రబోధా సేవ సమితి ఇందు జ్ఞాన వేదిక ధర్మవరం కమిటీ సభ్యులు నాగేంద్ర, లింగమయ్య, రామంజి, సర్వదారి, సుశీలమ్మ, శివమ్మ, సునీతమ్మ, అక్షయ, శారద, కృష్ణవేణి, సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమం



**అగళి, జూన్ 09 మనంన్యూస్** : మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రాల లో సోమవారం సూపర్వైజర్ లీలావతి ఆధ్వర్యంలో అంగన్వాడి పిలుస్తుంది కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం లో ఉన్న అన్ని అంగన్వాడి సెంటర్ పరిధిలోని జూన్ 9వ తేదీ నుంచి 17వ తేదీ వరకు అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమం ప్రతి అంగ న్వాడి సెంటర్ పరిధిలో చేయాలన్నారు. అలాగే 12వ తేదీ సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమము అన్ని అంగన్వాడి సెంటర్ పరిధిలో చేయాలి దీంట్లో భాగంగానే సోమవారం అగలి మూడవ అంగన్వాడి సెంటర్లో అంగ న్వాడీ పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి పంచాయతీపరిధిలోనిఅంగన్వాడికార్యకర్తలురమామణి, వెంకమ్మ, సావిత్రమ్మ, రంగమ్మ,నరసమ్మ, ఆయాలు, అంగన్వాడిపిల్లలు, తల్లులు హాజరైనారు

## ఘనంగా యోగాంధ్ర మహా ర్యాలీ



**చెన్నేకొత్తపల్లి జూన్ 9 మనం న్యూస్** : స్థానిక మండల కేంద్రము నందు సోమవారము యోగాంధ్ర మహా ర్యాలీ ఎమ్మార్వో సురేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందులో భాగంగా ఎంపీడీవో కార్యాలయము నుండి న్యామద్దల రోడ్డు కూడలి మీదుగా స్థానిక బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించి యోగా చేయడం వలన కలిగే ప్రయోజనాలను నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఎమ్మార్వో సురేష్ బాబు మాట్లాడుతూ యోగ అనేది శారీరక, మానసిక శ్రేయస్సును పెంపొందించే పురాతన వ్యాయామం అని తెలిపారు. అలాగే ఒత్తిడిని మానసిక ప్రశాంతతను కలిగించడంలో యోగ సహాయ పడుతుందని తెలిపారు. ఎంపీడీవో బాలకృష్ణుడు మాట్లాడుతూ... యోగ చేయడం వలన కండరాల బలం మరియు వశ్యతను పెంచుతుంది, శరీర బరువులు నియంత్రించడంలో సహాయపడుతుంది, శరీరంలో శక్తిని పెంచుతుంది, ఏకాగ్రత మరియు జ్ఞాపకశక్తిని పెంచుతుంది, మనసును ప్రశాంతంగా ఉంచడానికి యోగ ప్రతి ఒక్కరు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు రమేష్, రవి నాయక్, ఐసిడిఎస్ సూపర్వైజర్ విజయలక్ష్మి, వ్యవసాయ అధికారి ఉదయ్, సహిత విద్య ఉపాధ్యాయురాలు, అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, ఆరోగ్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులు పాల్గొన్నారు.



# మైనర్ బాలిక పై జరిగిన అత్యాచారం కేసులో నిందితులు అరెస్టు

కలిసి కేసు వివరాలను విలేకరుల సమావేశంలో ఎస్పీ వి రత్న వెల్లడించారు. సత్య సాయి జిల్లాలో 15 ఏళ్ల బాలికపై 6 వ్యక్తులు వేరు వేరుగా వివిధ సమయాలలో శారీరక దాడులు చేసి అత్యాచారం చేసిన ఘటనకు సంబంధించిన నిందితులు...రామగిరి మండలం ఏడు గుర్రాల పల్లి బోయ నాగేంద్ర కుమారుడు అచ్చంపల్లి వర్ధన్,( 21 ) ఇదే గ్రామానికి చెందిన బి హనుమంత్ కుమారుడు బడగోర్ల నందవర్ధన్ రాజ్ (23)ఇదే గ్రామానికి చెందిన మారెప్ప కుమారుడు నాగరాజు (51) బి హనుమంతప్ప కుమారుడు బోయ సంజీవ (40) రామన్న కుమారుడు రాజన్న( 49)రామగిరి మండలం పేరూరు తలారి ముత్యాలన్న కుమారుడు తలారి మురళి (25) వీరిని సోమవారం ధర్మవరం సబ్ డివిజనల్ పోలీస్ అధికారి బి.హేమంత్ కుమార్ నిందితులను అరెస్ట్ చేయడం జరిగిందని,పోలీసులు కఠిన చర్యలు తీసుకుని నిందితులను అదుపులోకి తీసుకున్నారని, బాధితురాలి ఫిర్యాదు ఆధారంగా పోలీసులు సమగ్ర దర్యాప్తు చేసి, .వర్ధన్, గిరి, రాజేష్, అంజి, మురళి, హేమంత్, కార్తీక్ మరియు కొంత మంది నిందితులపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారని,పోలీసుల సమర్థమైన చర్యలతో ఈ ఘటనపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం ప్రారంభమైందని,ఈ కేసులోనినిందితులపై మరింత కఠినమైన కేసులు నమోదు చేసి, విచారణ చేపడుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఇందులో కొంతమంది నిందితులు ఇంతకు పూర్వం మైనర్ బాలికలు గర్భాలు తీయించినట్లు, సమాచారం ఉందని ఫిర్యాదు చేయడానికి పోలీసుల వద్దకు వెల్లనీయకుండా ప్రజలను భయ భ్రాంతులకు గురి చేసినట్లు సమాచారం , దాని మీద కూడా సమగ్ర మైన దర్యాప్తు చేపట్టామని, ఈ ఘటనపై మైనర్ బాలిక ఫిర్యాదు మేరకు రామగిరి పి.ఎస్., పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి విచారణ చేపట్టారని,ఈ కేసును నిష్పక్షపాతంగా దర్యాప్తు చేసి, పరారీలో ఉన్న నిందితులను పట్టుకునేందుకు ధర్మవరం డిఎస్పి పర్యవేక్షణలో, రామగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వి. శ్రీధర్నేతృత్వంలో, ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఈ బృందాలు శ్రమించి, నిందితులను గుర్తించి, అరెస్టు చేయడంజరిగింది. మిగిలినముద్దాయిలఅరెస్టు కోసం ప్రత్యేక పోలీస్ బృందాలు గాలింపు చర్యలు చేపట్టారని, త్వరలోనే మిగిలిన ఈ కేసులో నిందితులను అరెస్టు చేస్తామని ఎస్పీ వెల్లడించారు. మహిళలు చిన్నారులపై జరిగే నేరాలను అరికట్టే విధంగా అన్ని చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. విలేకరుల సమావేశంలో ఎస్పీ తో పాటు, ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్, రామగిరి సిఐ శ్రీధర్, ధర్మవరం టూ టౌన్ సిఐ రెడ్డప్ప, సిబ్బంది పాల్గొన్నారు

# ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డుల ప్రదానం




10 వ తరగతి పబ్లిక్ పరీక్షలలో అధ్యధిక మార్కులు సాధించిన జిల్లా కు చెందిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ - 2025 అవార్డులు పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ జ్యోతి ప్రజలను గావించి కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 10వ తరగతి, ఇంటర్మీడియట్ పరీక్షలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం షైనింగ్ స్టార్ అవార్డ్స్ పేరుతో కార్యక్రమం ఏర్పాటు చేసి విద్యార్థుల అభ్యున్నతికి సహకరం అందిస్తున్నార న్నారు. షైనింగ్ స్టార్ కార్యక్రమం ప్రతి ఏడాది కొనసాగుతుందని, ఉన్నత మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.20 వేలు నగదు బహుమతి తో పాటు మెడల్స్, మొమెంటో లు అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో తట్టుకుని నిలబడానికి రాష్ట్ర ప్రభుత్వం విద్యతో పాటు విద్యార్థుల శారీరక, మానసిక దృఢత్వం పెంచడానికి పలు కార్యక్రమాలు చేపట్టిందని తెలిపారు. భారత ప్రధాని నరేంద్ర మోడి, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుల ఆధ్వర్యంలో మే 21 నుండి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, పాఠశాలల యాజమాన్యాలు యోగాంధ్ర కార్యక్రమం ద్వారా విద్యార్థులకు యోగా అభ్యాసనాలు నేర్పించాలని, తద్వారా విద్యార్థులు మానసిక ఒత్తిడికి దూరమై ఉన్నత ర్యాంకులను సంపాదించగలరని సూచించారు. నాగరిక ప్రపం చంలో సోషల్ మీడియా ఉచ్చులో చిక్కుకుపోయా మని, డ్రగ్స్ మహమ్మారి కాటేస్తున్నదన్నారు. విద్యాలోకం చెడు వ్యసనాలకు




బానిసలు కాకూడ దన్నారు. స్థానిక ఎం ఎల్ ఏ మాట్లాడుతూ.. విద్యార్థులకు 10వ తరగతి, ఇంటర్మీడియట్ విద్యా చాలా ముఖ్యమని, రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులను ప్రోత్సహించేలా 10వ తరగతి, ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు షైనింగ్ స్టార్ అవార్డ్స్ కార్యక్రమంతో నగదు బహుమతి అందించి తోడ్పాటుఅందిస్తున్నదన్నారు. షైనింగ్ స్టార్ అవార్డులు పొందిన విద్యార్థులు వారి తల్లిదండ్రులను అభినందించారు. 10వ తరగతిలో ఉత్తమ మార్కులు సాధిస్తే ఇంటర్మీడియట్ లో మంచి కోర్సులు చదవచ్చని, ఇంటర్మీడియట్ లో ఉత్తమ మార్కులు సాధిస్తే తదుపరి డాక్టర్లు, ఇంజినీర్లు వంటి మంచి కోర్సు లలో రాణించవచ్చన్నారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ.. కష్టపడండి లక్ష్యాలను సాధించండి, పెద్దలను గౌరవించండి, ఎవరితో మాట్లాడేటప్పుడు ఆలోచించి మాట్లాడాలని విద్యార్థులకు సూచించారు. అనంతరం,38 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులకు, పదోతరగతి 187 విద్యార్థులకు, ఒక్కొక్క విద్యార్థికి 20 వేల రూపాయల చెక్కు, ప్రశంసా పత్రం. పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో డీఈవో కిష్టప్ప, ఇంటర్మీడియట్ అధికారి దేవ రాజు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# యువతను బలి చేస్తున్న బెట్టింగ్ యాపులను అరికట్టాలి

– జాయింట్ కలెక్టర్ శివన్నారాయణ శర్మకు వినతి పత్రం అందజేసిన ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి జి.సంతోష్ కుమార్




**అనంతపురం, జూన్ 9 మనంన్యూస్ :** ఐపీఎల్ యువతను బలి చేస్తున్న బెట్టింగ్ యాప్ల ను అరికట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి జి.సంతోష్ కుమార్ సోమవారం జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర ఆర్గనైజేషన్ కార్యదర్శి జి.సంతోష్ కుమార్ మాట్లాడుతూ.."ఐపీఎల్ పేరుతో కార్పొరేట్ సంస్థలు, సెలబ్రిటీలు యువతపై మానసిక, ఆర్థిక దాడి చేస్తున్న దుర్మార్గానికి ఇది ప్రత్యక్ష ఉదాహరణ అని పేర్కొన్నారు. . క్రీడలు సమాజంలో సానుకూల భావజాల ఏర్పడేందుకు పనికొస్తాయి అన్నారు. ఇప్పుడు అవి వ్యాపార వ్యసనాల కేంద్రాలుగా మారిపోయాయి అన్నారు. ఈ బెట్టింగ్ యాప్ ల ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో చాలా మంది విద్యార్థులు యువకులు బెట్టింగ్ ఆడి అప్పులు తీసుకొని, కట్టలేక ఆత్మ హత్యలు పాలవుతున్నా అనేక సందర్భాలు చూస్తున్నామన్నారు. యువతను రక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం జోక్యం చేసుకోవాలనీ. లేకపోతే ఏఐవైఎఫ్ యువతతో కలిసి ఉద్యమాన్ని ప్రారంభిస్తామన్నారు. బెట్టింగ్ యాప్ల ప్రచారం చేస్తున్న సెలబ్రిటీలు, క్రీడాకారులపై నియంత్రణ విధించాలనీ. యువతలో అవగాహన పెంచేందుకు ప్రత్యేక శిక్షణా శిబిరాలను నిర్వహించాలన్నారు. కార్పొరేట్ ఫ్రాంచైజీలకు బెట్టింగ్ యాప్లతో సంబంధాలపై విచారణ జరిపి నివేదిక రూపొందించాలనీ జిల్లా యంత్రాంగం, యువజన సంఘాలతో కలిసి ప్రత్యేక సమాలోచన సమావేశాలు నిర్వహించాలి. అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ధనుంజయ నగర అధ్యక్ష కార్యదర్శులు ఆనంద్, శ్రీనివాస్ నగర సహాయ కార్యదర్శి సురేంద్ర, కన్నబాబు తదితరులు పాల్గొన్నారు..

# కొడిగెనహల్లి గురుకుల పాఠశాల విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్




**పెనుగొండ/పరిగి జూన్ 09 (మనం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 - 2025 విద్య సంవత్సరంలో10 వ తరగతి, ఇంటర్ లలో ప్రతిభా వంతులైన విద్యార్థులకు సత్య సాయి జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో కొత్త చెరువు శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో జిల్లా కు చెందిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ - 2025 అవార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ చేతన్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి కృష్ణప్పలు పాల్గొన్నారు. పరిగి మండల పరిధిలో కొడిగెనహల్లి విద్యార్థులు లక్ష్మి నరసింహ రెడ్డి, ఆఫ్రిద్, అహ్మద్ హుస్సేన్, సశాంత్, నరసింహ రెడ్డి, చైతన్య నాయక్ విద్యార్థులకు 20 వేల రూపాయల చెక్కు, ప్రశంసా పత్రం., మెడల్స్ అందుకొన్నారు. పరిగి ఎం.ఇ.ఒ. లు శేషాచలం, లక్ష్మి దేవి, ప్రిన్సిపాల్, రిటైర్డ్ ప్రిన్సిపాల్ మత్స్య రాజు, మురళీ ధర్ లు పాల్గొని విద్యార్థులకుఅభినందనలు తెలిపారు.

# కౌలు రైతులను ఆదుకోవాలి




**ఆత్మకూరు జూన్ 9 మనం న్యూస్ :** కౌలు రైతులను ఆదుకోవాలని కౌలు రైతుల రాష్ట్ర సంఘం నాయకులు గిరి కాటమయ్య నీళ్ల పాల రామకృష్ణ ప్రభుత్వంను డిమాండ్ చేశారు సోమవారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం కౌలు రైతులకు సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో అందించాలన్నారు కవులు రైతు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనందున నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేయాలన్నారు పంట రుణాలుఇవ్వాలని తెలిపారు ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తే ఆందోళనలు ఉదృతం చేస్తామనిహెచ్చరించారుకార్యక్రమంలోస్థానికసిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు

# తన్మయి కుటుంబానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆర్థిక సాయం

**అనంతపురం జూన్ 09 మనం న్యూస్ ప్రతినిధి :** హత్యకు గురైన ఇంటర్ విద్యార్థిని తన్మయి కుటుంబానికి అనంతపురం అర్బన్ టి.డి.పి ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ సోమవారం టీడీపీ నాయకులు, తెలుగు మహిళా నేతల చేతుల మీదుగా తన్మయి కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సాయం అందజేసారు.అంతేకాకఫోన్ లో బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.బాధిత కుటుంబానికి తమకూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కనుక అధైర్య పడవద్దన్నారు. ముఖ్యంగానిందితులకు కఠిన శిక్షపడేలాతమప్రభుత్వంచర్యలు తీసుకుంటుందని హామీ ఇచ్చారు. ఇటువంటి సంఘటన జరగడం అత్యంత బాధాకరమన్నారు. విద్యార్థిని తన్మయి హత్యకు కారకులైన నీచులను తమ కూటమి ప్రభుత్వం వదిలి పెట్టదని, హంతకులకు కఠిన శిక్ష పడగలదని తెలుగు మహిళా నేతలు పేర్కొన్నారు.



# వెన్నుపోటే వెన్నుపోటు అనడం హాస్యాస్పదం



**అనంతపురం రూరల్, జూన్ 09, మనంన్యూస్ :**

- జూన్ 4వ తేదీని వెన్నుపోటు దినంగా అనడం వైసీపీ మూర్కత్వానికి నిదర్శనం
- ప్రజల తీర్పును సైతం వెన్నుపోటుగా అభివర్ణిస్తున్న వైసీపీ
- దొంగే దొంగ అన్నట్లు వెన్నుపోటుదారులే.. వెన్నుపోటు అనడం వైసీపీకే చెల్లు
- ప్రజా పాలనకు, ప్రజా వ్యతిరేక పాలనకు జూన్ 4, 2024 గే నిదర్శనం

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం, రాష్ట్ర ప్రజల అభివృద్ధి కోసం పాటుపడుతున్న ఎన్డీఏ కూటమితో కూడిన తెలుగుదేశం ప్రభుత్వాన్ని వెన్నుపోటు ప్రభుత్వాన్ని.. వెన్నుపోటుదారులే వెన్నుపోటు అనడం ఆస్యాస్పదంగా ఉందని, అనంతపురం రూరల్ మండలం చిన్నంపల్లి గ్రామ పంచాయతీ, పరిటాల రవీంద్ర కాలనీ టీడీపీ నాయకులు, మాజీ ఎంపీటీసీ మంగళ రాము ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జూన్ 4ను వెన్నుపోటు దినంగా వైసీపీ రాష్ట్రవ్యాప్తంగా ర్యాలీలు చేపట్టడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. జన్మనిచ్చిన తల్లిని, తోడబుట్టిన చెల్లెలిని తన స్వార్థ ప్రయోజనాల కోసం కుటుంబసభ్యులను అనాథలను చేసిన వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి కంటే వెన్నుపోటు దారుడు ఎవరైనా ఉన్నారా.. అని తన తండ్రి తర్వాత తండ్రి లాంటి చిన్నాన్న వివేకానంద రెడ్డిని అత్యంత దారుణంగా హత్య చేస్తే, దానిని సహజ మరణంగా చిత్రీకరించడానికి జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రయత్నాలు రాష్ట్రమంతా తెలిసిన విషయమే. సామాన్యుడు సైతం తన కుటుంబంలో జరిగిన అన్యాయానికి తగిన న్యాయం జరగాలని కోరుకుంటాడు. అలాంటిది ఒక రాష్ట్ర ముఖ్య మంత్రిగా ఉండి, అధికారులందరూ తన చేతుల్లో ఉన్న తన చిన్నాన్న మరణానికి కారకులైన వారిని నిర్ధారణ చేసి, చట్ట పరంగా శిక్షించ లేదంటే అంతకుమించిన వెన్నుపోటు ఇంకెక్కడ ఉండదు. కరోనా వంటి విపత్కర సమయంలో మనుషుల ప్రాణాలు పోతాయని దళితుడైన డాక్టర్ సుధాకర్ ఆసుపత్రి యందు సర్జరీ గ్లౌజులు లేవని చెప్పిన పాపానికి అతని ఉద్యోగం నుంచి తొలగించి, అతనిని పిచ్చివాడని ముద్ర వేసి, అతని చావుకు కారణం అయింది మీరు.. మీ పార్టీ వాళ్లు కాదా.. అంతకంటే దళితుల పట్ల మీ వెన్నుపోటు వేరే చెప్పాలా. 14 సంవత్సరాలు రాష్ట్ర ముఖ్య మంత్రిగా పనిచేసిన ఒక మాజీ ముఖ్యమంత్రి భార్య గురించి సాక్షాత్తు రాష్ట్ర అసెంబ్లీలో కించపరిచే విధంగా మాట్లాడితే నీ పార్టీ తరపున నవ్వుల జల్లులు కురిపించారు తప్ప, ఇది తప్పు అన్న పాపాన పోలేదు మీరు. మీ పార్టీకి చెందిన మంత్రులు కొడాలినాని,పేర్ని నాని, అంబటి రాంబాబు, రోజా వారికి ఇష్టం వచ్చినట్లు నోటికి హద్దు, అదుపు లేకుండా విచక్షణను కోల్పోయి అప్పుడు ప్రతిపక్ష నాయకులుగాఉన్నాతెలుగు దేశం పార్టీ నాయకులనుఅవహేళనగామాట్లాడితే అసెంబ్లీలోనూ, బయట మీడియా పాయింట్ వద్ద వారి మాటలకు మురిసిపోతూ శభాష్ అన్నారే తప్ప, ఇది రాజకీయ సాంప్రదాయం కాదని ఏరోజైనా వారిని వారించారా, కనీసం మీ పార్టీ పరంగా వారి మీదా చర్యలు ఏవైనా తీసుకున్నారా. మీ ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలోని ఏ ఒక్క సామాజిక వర్గానికైనా పూర్తి న్యాయం చేశారని మీరు చెప్పగలరా, రాష్ట్రంలో వెనుకబడి ఉన్న ఆయా సామాజిక వర్గాలు స్వయం సంపత్తి కలిగి అభివృద్ధి చెందాలన్న ఉద్దేశంతో, వారి వారి సామాజిక వర్గాలకు కేటాయించిన నిధులను సైతం వివిధ పథకాల పేరుతో దారి మళ్లించి వారిని నిలువునా మోసం చేయడమే కాకుండా పథకాల పేరుతో వెన్నుపోటు పొడిచారు. తెలుగుదేశం ప్రభుత్వం కంటే మా యొక్క ప్రభుత్వంలో ఉద్యోగస్తులకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తానని చెప్పి వారిని నమ్మించి 2019 ఎన్నికలలో గెలుపొంది, మీ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యగస్థులకు కళ్ళల్లో నీళ్లకు బదులు రక్తాన్ని చూపించారు. వెన్నుపోటు పొడిచినందుకే 2024 రాష్ట్ర ఎన్నికలలో ఎన్డీఏ తో కూడిన తెలుగుదేశం ప్రభుత్వం అయితేనే రాష్ట్ర భవిష్యత్తుకు దశ, దిశ అని ప్రజలు అఖండ విజయాన్ని చేకూర్చారు. రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక, రానున్న 2029 ఎన్నికలలో కూడా మిమ్మల్ని ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, కేవలం మీ ఉనికిని కాపాడుకోవడం కోసమే ఈ డ్రామాలు ఆడుతున్నారన్నా విషయం రాష్ట్ర ప్రజలందరికీ తెలుసునని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు.

# సాక్షి పత్రిక, టీవీని దేశం నుంచి బహిష్కరించాలి



**అనంతపురం సిటీ ప్రతినిధి జూన్ 9 మనంన్యూస్ :**

- భారతీ రెడ్డి కచ్చితంగా దీనిపై క్షమాపణ చెప్పాల్సింది
- కూటమి పార్టీ నాయకుల డిమాండ్
- ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆదేశాలతో ఆందోళన చేపట్టిన నాయకులు
- సాక్షి కార్యాలయం ముట్టడికి ప్రయత్నించిన కూటమి నాయకులు
- మధ్యలోనే అడ్డుకున్న పోలీసులు.. అక్కడే బైఠాయించి నిరసన

సభ్య సమాజం తలదించుకునేలా వ్యవహరిస్తున్న సాక్షి పత్రిక, టీవీని దేశం నుంచి బహిష్కరించాలని అనంతపురం జిల్లా కూటమి పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అమరావతి వేశ్యల రాజధాని అంటూ సాక్షి ఛానల్ డిబెట్ లో విశ్లేషకుడు కృషంరాజు వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ అనంతపురం అర్బన్ నియోజకవర్గంలోని కూటమి పార్టీల నాయకులు సాక్షి కార్యాలయాన్ని ముట్టడించే ప్రయత్నం చేశారు. అప్పటికే అప్రమత్తంగా ఉన్న పోలీసులు సాక్షి కార్యాలయం వద్దనే వారిని అడ్డుకున్నారు. దీంతో వారు రోడ్డు పై బైఠాయించి ఆందోళనకు దిగారు. సాక్షి పత్రికకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో మహిళల్ని అవమానపరిచేలా కించపరిచేలా వ్యవహరించిన పార్టీ ఏదైనా ఉందంటే అది వైసీపీ మాత్రమేనన్నారు. గతంలో ఒక ఎమ్మెల్సీ చేసిన వ్యవహారం, గోరంట్ల మాధవ్ లాంటి వ్యక్తుల వీడియోలు ఇందుకు తార్కాణం అన్నారు. తాజాగా సాక్షి ఛానల్ చర్చలో విశ్లేషకుడంటూ కృష్ణంరాజు అనే సంస్కార హీనుడి అమరావతి మహిళల గురించి దారణంగా మాట్లాడితే సీనియర్ జర్నలిస్టు అని చెప్పుకునే కొమ్మినేని శ్రీనివాస్ నవ్వడం ఏంటని ప్రశ్నించారు. కూటమి గెలిచినప్పటి నుంచి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారని.. కూటమి పార్టీల మధ్య విబేధాలు వచ్చేలా వ్యవహరిస్తున్నారన్నారు. ఇలాంటి పత్రికను పూర్తిగా దేశం నుంచి బహిష్కరించాలన్నారు. ఎంతో గొప్ప మనసుతో అమరావతి ప్రాంత మహిళలు తమ భూముల్ని త్యాగం చేస్తే.. వారిని వైసీపీ నాయకులు మొదటి నుంచి అవమానించేలా మాట్లాడుతున్నారన్నారు. ఇప్పుడు ఇంకా బరితెగించి.. సాక్షి ఛానల్ లైవ్ లో అమరావతి వేశ్యల రాజధాని అని మాట్లాడటం దుర్మార్గం అన్నారు. ఇప్పటికే అమరావతి ప్రాంత మహిళలు వైసీపీ నాయకుల తీరుతో చాలా సార్లు అవమానపడ్డారన్నారు. ఇక ఇలాంటి వారిని ఉపేక్షించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. కొమ్మినేనిని అరెస్ట్ చేశారని.. కృష్ణంరాజును కూడా అరెస్ట్ చేసి తీహార్ జైలుకు తరలించాలన్నారు. అమరావతి ప్రాంతంలో వేశ్యలు ఉన్నారంటే.. అదే ప్రాంతం ఉంటున్న కృష్ణంరాజు భార్య, పిల్లలు కూడా అదే పని చేస్తున్నారా అని నిలదీశారు. ఇవాళ వారు చేసిన నీచమైన వ్యాఖ్యలకు మహిళా లోకం కన్నీరు పెట్టుకుంటోందన్నారు. కానీ భారతి రెడ్డి కనీసం చీమ కుట్టినట్టు కూడా వ్యవహరించడం లేదన్నారు. వైసీపీ నాయకులను 11సీట్లకు పరిమితం చేసినా వారికి సిగ్గు రావడం లేదన్నారు. ఇప్పటికైనా దీనిపై జగన్, భారతీరెడ్డిలు క్షమాపణ చెప్పకపోతే.. తాడేపల్లి ప్యాలెస్ ను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు యువత రాష్ట్రఅధికారప్రతినిధి సాకే లక్ష్మీనరసింహ, తెలుగు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తుల్జాపూర్ స్వప్న, తెలుగుమహిళ రాష్ట్ర అధికార ప్రతినిధి సంగా తేజస్విని, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి సైఫుద్దీన్, బిజెపి యువ మోర్చా జిల్లా అధ్యక్షుడు అశోక్ రెడ్డి, జనసేన నగర ప్రధాన కార్యదర్శి ఇమామ్ హుస్సేన్, టిఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుత్తా ధనంజయ నాయుడు, వాల్మీకి ఫెడరేషన్ డైరెక్టర్ మూర్తి, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, కార్పొరేటర్ బాలాంజ నేయులు, మాజీ కార్పొరేటర్ మల్లెల దుర్గేష్, తెలుగు యువత నగర అధ్యక్షుడు బొమ్మినేని శివ, టి ఎన్ టి యు సి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మోహన్ కుమార్, ఎస్సీ సెల్ జిల్లా అధికార ప్రతినిధి వన్నూరప్ప, బీసీ సెల్ నగర అధ్యక్షుడు గోపాల్ గౌడ్, టిడిపి నగర కార్యదర్శి గోళ్ల సుధాకర్ నాయుడు, తెలుగు మహిళలు నాయు డమ్మ, కంటాదేవి, అయేషా, తెలుగుయువత నాయకులు బండి కాశీ విశ్వనాథ్, వేలూరు మారుతి నాయుడు, సరిపూటి శ్రీకాంత్, జస్వంత్‌వ్యాస్,తెలుగుదేశంపార్టీఈడిగ నాగభూషణం, డాక్టర్ హరి, దాదా, సిరిశాల రాంబాబు, హరికృష్ణ, శ్రీనివాస్ గౌడ్, బిల్డర్ రాము, జనసేన పార్టీ మహిళ నాయకులు జయమ్మ, అనసూయ, సరిత, శరణ్య, జ్యోతి, శైలజ బిజెపి జనసేన టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కన్వర్షన్ లేకుండానే కట్టడాలు

■ వ్యవసాయ భూముల్లోనే గోదాములు, పరిశ్రమలు, వాణిజ్య సముదాయాల నిర్మాణం ■ ప్రభుత్వ ఆదాయానికి గండి ■ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్న అధికారులు



**అనంతపురం జూన్ 9 మనం న్యూస్ :** అనంతపురం నగర శివారు ప్రాంతాల్లోనూ, సమీప మండలాలైన కోడేరు, గార్లదిన్నె, బుక్కరాయ సముద్రం, రాప్తాడు, ఆత్మకూరు మండలాల పరిధిలో అనేక కట్టడాలు ల్యాండ్ కన్వర్షన్ లేకుండానే వెలిశాయి. ఈ మండలాల పరిధిలో ఎక్కువ భూములు గజాల ప్రకారం ప్రభుత్వానికి ఫీజు చెల్లించి ల్యాండ్ కన్వర్షన్ చేయించుకోవాలి. కొన్ని ఎకరాల విస్తీర్ణంలో నిర్మాణాలు చేపట్టిన వారు ఆ భూములను కన్వర్షన్ చేయాలంటే ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో కన్వర్షన్ ఫీజు చెల్లించాల్సి ఉంటుంది. బ్యాంకులో రుణం తీసుకొని నిర్మాణాలు చేపట్టాలంటే కచ్చితంగా ల్యాండ్ కన్వర్షన్ చేసుకోవాలి. కొంతమంది సొంత డబ్బులతో గోదాములు నిర్మించి అద్దెకిస్తున్నారు. ఈ విధంగా సొంత డబ్బులతో నిర్మించుకున్న వారు ల్యాండ్ కన్వర్షన్ చేసుకోవడం లేదు. వ్యవసాయ భూముల్లో సముదాయాలు నిర్మించి ప్రభుత్వానికి చెల్లించాల్సిన కన్వర్షన్ ఫీజు ఎగ్గొడుతున్నారు. గార్లదిన్నె మండలంలో జాతీయ రహదారికే అనుకొని ల్యాండ్ కన్వర్షన్ చేసుకోకుండా కొన్ని ఎకరాల విస్తీర్ణంలో కాంపౌండ్ వాల్ నిర్మించి ఒక కార్పొరేట్ సంస్థకు అద్దెకు ఇచ్చినట్లు తెలిసింది. అధికారులు ఇటువంటి నిర్మాణాలపై దృష్టి పెడితే ప్రభుత్వానికి ఆదాయం సమకూరే అవకాశం ఉంది.

## గంగమ్మ తల్లి ఆలయంలో భక్తులకు భోజనాలు ఏర్పాటు

సొంత డబ్బులతో భోజన సౌకర్యం కల్పించిన బత్తల హరిప్రసాద్



**కదిరి,జూన్ 9 మనం న్యూస్** : కదిరి మండలం కుమ్మరవాండపల్లి లో శ్రీ వలసల గంగమ్మతల్లి దేవస్థానం నందు గజ్జలపూజ మరియు చెక్క భజన ఎర్పాటు కార్యక్రమానికి వచ్చే భక్తులకు బోజన సౌకర్యం కొరకు సోమవారం తనవంతుగా రాష్ట్ర బీసీ సంగం ఉపాధ్యక్షులు సీనియర్ వైసీపీ నేత డా. బత్తల హరిప్రసాద్,వైసిపిరాష్ట్రబీసీవిభాగంఉపాధ్యక్షులు70,000/- వేల రూపాయలు విరాళంగా గుడి కమిటీ సభ్యులు కు హరి ప్రసాద్ తండ్రి మాజీ సర్పంచ్ బత్తల వెంకటరమణ చేత 70,000/- వేల రూపాయలు అందచేశారు.ఈ కార్యక్రమంలో వైసిపి రూరల్ మండల కన్వీనర్ మణిఖంఠ నాయక్, కాంట్రాక్టర్ బాబా, జాకీర్, బాబు, అంజి, కృష్ణ, బాబాజాన్, కిరణ్ పాల్గొన్నారు.

## సిడిపిఓగా బాధ్యతలు స్వీకరణ



**కనేకల్ జూన్ 9 మనం న్యూస్ :** కనేకల్ ఐసిడిఎస్ ప్రాజెక్ట్ నందు గత కొద్ది నెలలుగా ఇన్చార్జి సిడిపిఓగా లక్ష్మీ ప్రసన్న బాధ్యతలు నిర్వహించారు. ఉన్నత స్థాయి అధికారులు ఆదేశాల మేరకు కనేకల్ మండల కేంద్రంలోని స్థానిక సిడిపిఓ కార్యాలయం నందు గుత్తి ఐసిడిఎస్ ప్రాజెక్టు నుండి బదిలీపై వచ్చి సోమవారం కనేకల్ ప్రాజెక్టు సిడిపిఓ గా నాగమణి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రాజెక్ట్ పరిధిలోని ఆయా అంగన్వాడి నిర్వాహకులు సరైన సమయానికి విధులకు హాజరు కావాలి, అంగన్వాడి కేంద్రాల నందు పిల్లలకు నాణ్యమైన విద్యతోపాటు మంచి పౌష్టిక ఆహారాన్ని అందించాలి, బాలింతలు, గర్భవతులకు ప్రభుత్వం అందిస్తున్న వాటిని సక్రమంగా అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి నిబంధనలను పాటించని అంగన్వాడి నిర్వాహకులపై శాఖా పరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## నగరాలు పట్టణాలకు విస్తరిస్తున్న రాపిడో సేవలు

**అనంతపురం, జూన్ 9 మనంన్యూస్ :** ప్రముఖ రైడ్ హైలింగ్ ప్లాట్ఫారమ్ అయిన రాపిడో ఆంధ్రప్రదేశ్లో తన కార్యకలాపాలను మరింత విస్తరించడంలో భాగంగా, 14 కొత్త నగరాల్లో బైక్ టాక్సీ, ఆటో సేవలను ప్రారంభించింది. అనంతపురం జిల్లాలోని తాడిపత్రి, ఒంగోలు, విజయనగరం, ఏలూరు, మదనపల్లె, మచిలీపట్నం, చిత్తూరు, శ్రీకాకుళం, భీమవరం, గుడివాడ, నరసరావుపేట, నంద్యాల, తెనాలి, తాడేపల్లిగూడెం పట్టణాల్లో ఈ వ్యూహాత్మక విస్తరణతో, రాపిడో ఇప్పుడు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో యాప్ ఆధారిత మొబిలిటీ సేవలను అందిస్తున్నది.ఈ కీలకమైన మైలురాయి ద్వారా, రాపిడో ఆంధ్రప్రదేశ్లో సౌకర్యవంతమైన, సరసమైన, అందుబాటులో ఉండే ప్రథమ తుది మైల రవాణా కోసం వినియోగదారుల ఆదరణ పొందుతున్న ప్రముఖ ప్లాట్ఫారమ్ తన స్థానాన్ని మరింత బలపరిచింది.

## యోగా గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

- ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలి
- నగరంలోని 65వ వార్డు సచివాలయం పరిధిలో యోగాంధ్ర ర్యాలీలో పాల్గొని ఇంటింటికి వెళ్లి యోగా గురించి అవగాహన కల్పించిన జిల్లా కలెక్టర్




**అనంతపురం, క్రైమ్ జూన్ 09 మనంన్యూస్** : యోగా గురించి ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ పేర్కొన్నారు. సోమవారం అనంతపురం నగరంలోని 65వ వార్డు సచివాలయం పరిధిలో నిర్వహించిన యోగాంధ్ర ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇంటింటికి వెళ్లి యోగా గురించి జిల్లా కలెక్టర్ అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 21న జరిగే అంతర్జాతీయ యోగా దినోత్సవంలో ప్రజలందరూ పాల్గొనాలని సూచించారు. ప్రతి ఒక్కరూ యోగా చేయాలన్నారు. యోగా చేయడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని, యోగాంధ్ర కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలన్నారు. జిల్లాలోని ప్రతి గ్రామస్థాయిలో, వార్డు స్థాయిలో, హాబిటేషన్ల స్థాయిలో, అన్ని నివాస ప్రాంతాలలో ర్యాలీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ప్రతి సచివాలయ స్థాయిలో సచివాలయ ఉద్యోగులు ఆ సచివాలయం పరిధిలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు యోగా గురించి అవగాహన కల్పించేందుకు ఈ ర్యాలీలను నిర్వహించడం జరిగిందని, ప్రతి ఒక్కరూ యోగాని ప్రాక్టీస్ చేయాలని వారికి తెలియజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, డిప్యూటీ కమిషనర్ డా.పావని, ఎస్ఈ చంద్రశేఖర్, తహసీల్దార్ హరికుమార్, స్థానిక కార్పొరేటర్లు చంద్రమోహన్ రెడ్డి, శేఖర్ బాబు, ఫుడ్ కంట్రోల్ అధికారి, ఆయుష్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## శాస్త్రవేత్త వ్యవసాయ పరిశోధన కార్యక్రమం



**గార్లదిన్నె జూన్ 9 మనం న్యూస్ :** ఆచార్య ఎన్ జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి కృషి విజ్ఞాన కేంద్రం రెడ్డిపల్లి శాస్త్రవేత్తల బృందం వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమాన్ని బుదేడు మరియు కమలాపురం గ్రామాలలో చేపట్టడం జరిగింది.ఇందులో భాగంగా చీడపీడల శాస్త్రవేత్త వ్యవసాయ పరిశోధన స్థానం రేకులకుంట వారు మొక్కజొన్న, వేరుసెనగ, కంది, బత్తాయి పంటలలో వాటిలో వచ్చే చీడ పీడలు వాటి సస్యరక్షణ నీటి యాజమాన్యం గురించి తెలిపారు. సేవలు, విత్తనాల లభ్యత, డ్రోన్ ద్వారా పిచికారి తదితర అంశాలను తెలియజేశారు. గార్లదిన్నె మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ మాట్లాడుతూ... భూసార పరీక్షా ఫలితాల ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలని వాటితో పాటు పథకాలపై రైతులకు సూచించారు. డా. రఘుకరన్ పశుపోషణ పరిశోధన సంస్థ సిద్ధారాపురం వారు కోళ్ల, పొట్టేల యాజమాన్య పద్ధతుల,తెలియచేశారు.పశువైద్యాధికారి ఆంజనేయులు గార్లదిన్నె వారు పశువుల పథకాలపై తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జాహ్నవి రేకులకుంట, డా. రఘు కరణ్ సిద్ధారాపురం, ఎర్రగుంట్ల పశువైద్యాధికారి ఆంజనేయులు ఎస్ మాస్ బి.చందన, ఏఈఓ ఆత్మఅనురాధరైతు కేంద్ర సచివాలయం సిబ్బంది వారు పాల్గొన్నారు.

## 39వ డివిజన్లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోండి

ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతి పత్రం అందజేసిన టిడిపి నేత మోహన్



**అనంతపురం సిటీ ప్రతినిధి జూన్ 9 మనంన్యూస్ :** అనంతపురం నగరపాలక సంస్థ పరిధిలో 39వ డివిజన్ లో అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని టిఎన్టియుసి రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ మోహన్ కుమార్ కమిషనర్ బాలస్వామి కి వినతిపత్రం అందించారు. 39వ డివిజన్ కార్పొరేటర్ చింతకుంట సుశీలమ్మ కుమారుడు చింతకుంట మధు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. భవంతి నిర్మాణానికి ఒక అనుమతి తీసుకుని మున్సిపల్ అధికారులకు తెలియకుండా మరొకల గృహ నిర్మాణం చేపడుతున్నారు. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై కచ్చితంగా చర్యలు తీసుకోవాలని కోరారు. కమిషనర్ బాలస్వామి చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చినట్లు మోహన్ కుమార్ తెలిపారు.

## తన్మయిని హతమార్చిన హంతకులను కఠినంగా శిక్షించాలి

– గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్



**అనంతపురం, జూన్ 9 మనంన్యూస్ :** అనంతపురం రామకృష్ణ కాలనీకి చెందిన ఎరుకల లక్ష్మీపతి, అరుణ దంపతుల కుమార్తె ఎరుకల తన్మయి (19) అనే బాలికను అతి కిరాతకంగా హతమార్చిన హంతకులను కఠినంగా శిక్షించాలని గిరిజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్, ఆదివాసి జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, పెద్దన్న, వెంకటేష్ నాయక్, శ్రీని నాయక్ లు డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయులు సమావేశంలో వారు మాట్లాడారు. మృతురాలు కుటుంబానికి ప్రభుత్వం 25 లక్షలు ఎక్స్గ్రేషియా చెల్లించాలని, అలాగే కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ఆ కుటుంబానికి భగవంతుడు మనోధైర్యం ప్రసాదించాలని తన్మయి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు.

# కుందుర్పి మండలంలో కొనసాగిన సేవ్ ఆర్డిటి పరిరక్షణ పాదయాత్ర



**కుందుర్పి,జూన్ 09,మనంన్యూస్:** మండలం లోని ఎర్రగుంట గ్రామంలో ఆరవ రోజు అనంతపురం జిల్లా మాజీ పార్లమెంట్ సభ్యులు, ప్రస్తుతం కళ్యాణదుర్గం నియోజకవర్గం సమన్వయకర్త, తలారి రంగయ్య సేవ్ ఆర్డిటి సేవ్ అనంతపురం పరిరక్షణ పాదయాత్ర కొనసాగింది. పాదయాత్ర సందర్భంగా మన కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి రంగయ్య కు మద్దతుగా పాదయాత్రలో పాల్గొన్న ఉమామహేశ్వర నాయుడు, రాష్ట్ర కార్యదర్శి తిప్పేస్వామి కు పూలమాలలతో ఘన స్వాగతం పలికిన ఎర్రగుంట ప్రజలు అలాగే మండలంలోని అన్ని గ్రామపంచాయతీలకు సంబంధించిన వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ కురుబ హనుమంత రాయుడు, మండల ఉపాధ్యక్షులు భీమప్ప,ప్రధాన కార్యదర్శి బోయ వీరన్న అనంతపురం జిల్లా ఐటి వింగ్ అధ్యక్షులు ఆలూరు నరేష్, ఎర్రగుంట సర్పంచ్ విశాలాక్షి వన్నూరు రెడ్డి, కుందుర్పిసర్పంచ్మారుతేశ్వరి రామ్మూర్తి, జంబ గుంపల సర్పంచ్ గంగాధర్, నిజవల్లి సర్పంచ్ గౌని ప్రభాకర్, మహంతపురం సర్పంచ్ మసాలా జగన్నాథ, వైకాపా నాయకులు సుదర్శన్ రెడ్డి, కుందిర్పయ్య, తదితరులు పాల్గొని సేవ్ ఆర్డిటి సేవ్ అనంతపురం పరిరక్షణ పాదయాత్రను విజయవంతం చేశారు.

## యోగ అభ్యాసంతోనే...సంపూర్ణ ఆరోగ్యం

**- తహశీల్దార్ రామనాథ్ రెడ్డి.ఎంపీడీవో మునియప్ప**



**ఆమడగురు జూన్ 9 మనంన్యూస్ :** ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా ప్రాణాయామం, ఆసనాలు, సూర్యనమస్కారాలు మరియు ధ్యానం కార్యక్రమాలు తదనంతరం కేంద్రంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. యోగాసనాలు ముగిసిన మండల కేంద్రంలోబస్ స్టాండ్ సర్కిల్ వరకు ఆరోగ్యమే మహాభాగ్యం, యోగా చేయండి. ఆరోగ్యంగా జీవించండి.శరీరాన్ని మనసును ఏకం చేసే ఏకైక సాధనం యోగా అని స్లోగన్స్ పలుకుతూ ర్యాలీగా వెళ్ళి అక్కడ మానవహారం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన%ఎ% కల్పించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామ్నాథ్ రెడ్డి మాట్లాడుతూ....అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు అన్ని శాఖల అధికారులు సిబ్బంది మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్రలో భాగంగా వివిధ కార్యక్రమాలు ద్వారా ప్రజల్లో యోగా పట్ల చైతన్యం తీసుకు రావాలని, అందుకే నెలరోజులుగాయోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని,కార్యక్రమాలు ద్వారా ప్రజల్లో యోగా పట్ల చైతన్యం తీసుకు రావాలని, అందుకే నెలరోజులుగాయోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని భక్తవత్సలం తెలిపారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ రామ్నాథ్ రెడ్డి ఎంపీడీవో మునియప్ప ఏపీవో మధుసూదన్ రెడ్డి అన్ని శాఖల అధికారులు వెలుగు సిబ్బంది.పంచాయతీ సిబ్బంది, ఆశ వర్కర్లు డ్వాక్రా సంఘాల సభ్యులు మండల ప్రజలు మహిళలు మరియు పిల్లలు అనేక మంది పాల్గొన్నారు

# జీవో నెంబర్ 30 ప్రకారం ఇంటి పట్టాలు ఇవ్వాలి

**విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలి భవన నిర్మాణ , వ్యవసాయ కార్మిక సంఘాలు - తహసీల్దార్ వినతి**



**గోరంట్ల జూన్ 9 మనంన్యూస్ :** గోరంట్ల తాసిల్దార్ కార్యాలయంలో సోమ వారం గ్రీవెన్స్ సెల్ లో జీవో నెంబర్ 30 ప్రకారం ఇంటి పట్టాలుఇవ్వాలని, అలాగేవిశాఖ ఉక్కు ప్రైవేటీకరణ ఆపాలని వ్యవసాయ కార్మిక సంఘం మరియు భవననిర్మాణ కార్మిక సంఘాలనాయకులు స్వర్ణలత , కొండా వెంకటేష్ ల ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ మారుతికి వినతిపత్రం సమర్పిం చారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మరియు తదితరులు మాట్లాడుతూ పాలసముద్రం లోని ఇళ్లు లేని పేదలు గత 4 సంవత్సరాలనుండి వ్యక్తిగత దరఖాస్తులతో పాటు సొంత ఖర్చులతో ఇళ్లు నిర్మించుకొని జీవనం చేస్తున్నారని, వీరందరికి పట్టాలు ఇవ్వాలని, అనేక సార్లు విజ్ఞప్తులు చేసి చివరికి హైకోర్టును ఆశ్రయించడంతో హైకోర్టు మూడు నెలల లోపల అన్ని చర్యలు తీసుకొని పట్టాలు ఇవ్వాలని ఆదేశించినప్పటికీ ఇంత వరకు పట్టాలు ఇవ్వలేదని, ప్రస్తుత ప్రభుత్వం ప్రభుత్వ స్థలాల్లో ఇళ్లు నిర్మించుకొని నివాసం ఉన్న కుటుంబాలకు అర్హులుగా గుర్తించి పట్టాలు ఇవ్వాలని జీవో నెంబర్ 30 ని విడుదల చేయడం జరిగిందని,వాటిని తక్షణం అన్ని చర్యలు తీసుకొని పట్టాలు ఇవ్వాలని కోరారు. అదే విధంగా విశాఖ ఉక్కు ప్రైవేట్‌పరంచేసేందుకు ప్రభుత్వం కుయు క్తులు పన్నుతోందని,అందులో భాగంగా ప్రస్తుతం 2000 మంది కార్మికులను తొలగించిందని, దీన్ని రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఏమాత్రం ప్రశ్నించడం లేదని, ప్రభుత్వ నిర్ణయాన్ని భవన నిర్మాణ కార్మిక సంఘం మరియు వ్యవసాయ కార్మిక సంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నాయని,. ఈ నిరసన తో తమరి ద్వారా కేంద్ర రాష్ట్ర కూటమి ప్రభుత్వాలను విశాఖ ఉక్కు పరిశ్రమను ప్రభుత్వమే నిర్వహించి సొంత గనుల కేటాయించి తొలగించిన కార్మికులను తక్షణమే విధులలోకి తీసుకునే విధంగా డిమాండ్ చేస్తూ కోరుతున్నామని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇండ్ల స్థలాల పోరాట కమిటీ నాయకులు అంజలి , ముత్యాలప్ప , లోకేష్ ,వెంకటలక్ష్మి,భాస్కర్, రామాంజనేయులు , రత్నమ్మ ,షాతాజ్,గంగాధర్,బాబా తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

**- యువతకు ఉద్యోగ,ఉపాధి, కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం - రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్**

**సింగనమల జూన్ 9 మనం న్యూస్ :** సింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు, ఉపాధి కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని ఈ అవకాశాన్ని యువత సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర తెలుగు యువత మాజీ కార్యదర్శి మాసూలు చంద్రమోహన్ అన్నారు. శింగనమల నియోజ కవర్గంలోని నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కొర్రపాడు లో ఈ నెల 11న మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 11న , నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రం మండలం కొర్రపాడు గ్రామంలో, జాబ్ మేళా



జరుగుతుందని తెలిపారు.ఈ జాబ్ మేళా ఏపీ స్కిల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఏపీఎస్ఎస్ డిసి సీడప్ నిర్వహించబడుతుంది. 50కి పైగా నేషనల్ మల్టీనేషనల్ కంపెనీలుపాల్గొంటా యని, ఉదయం 9:30 నుండి సాయంత్రం 5:00 గంటల వరకు జాబ్ మేళా ఉంటుంది 10వ తరగతి, ఇంటర్మీడి యేట్, ఐటీఐ డిప్లొమా, డిగ్రీ, బీటెక్, పీజీ చదివిన అభ్యర్థులు ఈ అవకాశాన్ని పొందవచ్చని తెలిపారు. ఉమ్మడి అనంతపురం జిల్లా, హైదరా బాద్, బెంగళూరు తదితర ప్రాంతాల నుండి ప్రముఖ కంపెనీలు పాల్గొంటాయని,నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలి మాసూలు చంద్రమోహన్ సూచించారు. జాబ్ మేళాలో పాల్గొనాలనుకునే అభ్యర్థులు- వెబ్‌సైట్‌లో ముందుగా రిజిస్ట్రేషన్ చేసి, అడ్మిట్ కార్డ్‌తో ఇంటర్వ్యూలకు హాజరుకావాలి తెలిపారు.

# ప్రతి అర్జీని బాధ్యతగా పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ టి.ఎస్. చేతన్**



**పుట్టపర్తి ,జూన్ 9 మనంన్యూస్ :** పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి బాధ్యతతో పని చేయాలని జిల్లా కలెక్టర్ టి .ఎస్. చేతన్ వివిధ శాఖల జిల్లా అధికారులను ఆదేశిం చారు.సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదికలో భాగంగా జిల్లా సచివాలయం లోని గ్రీవెన్స్ హాల్ నందు జిల్లా కలెక్టర్ ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పిజిఆర్ఎస్ అర్జీల పరి ష్కారం పై అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టి అధికా రులు వాటిని పరిష్కరించే విధంగా పని చేయాలని, ప్రతీ అర్జీకి అర్థవంతమైన సమాధానం ఇస్తూ పరిష్కరించాలని ప్రతీ అర్జీని ఆడిటింగ్ చేయడం జరుగుతుందని,ప్రజల నుండి అందే ప్రతి అర్జీని త్వరితగతిన పరిష్కరించాలని, అర్జీల పరిష్కారంలో క్షేత్ర స్థాయిలో అధికారులు సిబ్బందితో సమన్వయం చేసుకుని అర్థవంతమైన సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందిన అర్జీల పరిష్కార ప్రగతిని ప్రతివారం సమీక్షించడం జరుగుతుందని, అర్జీలు రీ-ఓపెన్ అయినట్లైతే వాటికి గల కారణా లను వివరించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి ప్రజలు భూ సమస్యల



పరిష్కారం, రేషన్ కార్డులు, ఇంటి పట్టాలు మంజూరు పెన్షన్లు మంజూరు తదితర అంశాలతో కూడిన వినతులను సమర్పించారు. మొత్తం 228అర్జీలు స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలోడి ఆర్ ఓ విజయ సారధి, పుట్టపర్తి ఆర్డిఓ, సువర్ణ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సూర్యనారాయణ రెడ్డి, వివిధ శాఖలకు చెందిన అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# సంపూర్ణ ఆరోగ్యం...యోగా అభ్యాసంతోనే సాధ్యం

**- సిద్ధ సమాధి యోగా గురువులు సురేష్ - గోరంట్లలో యోగా ఆసనాలు, ర్యాలీ**

**గోరంట్ల జూన్ 9 మనం న్యూస్ :** సంపూర్ణ ఆరోగ్యం యోగా అభ్యాసంతోనే సాధ్యమనిసిద్ధ సమాధి యోగా గురువులు సురేష్ తెలిపారు.ప్రభుత్వం ఎంతో ప్రతి ష్టాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా గోరంట్లపట్టణం లోని మాధవరాయ ఆలయ ప్రాంగణంలో సిద్ధ సమాధి యోగా గురువులు సురేష్ ఆధ్వర్యంలోప్రాణాయామం, ఆసనాలు, సూర్యనమ స్కారాలు మరియు ధ్యానం కార్యక్రమాలు తదనంతరం పట్టణంలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. యోగా సనాలు ముగిసిన అనంతరం అక్కడి నుండి బస్ స్టాండ్ సర్కిల్ వరకు ఆరోగ్యమే మహాభాగ్యం, యోగా చేయండి...ఆరోగ్యంగా జీవించండి.. శరీరాన్ని మనసును ఏకం చేసే ఏకైక సాధనం యోగా....అని స్లోగన్స్ పలుకుతూ ర్యాలీగా వెళ్ళి అక్కడ మానవహారం ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ భక్తవత్సలం మాట్లాడుతూ అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు అన్ని శాఖల అధికారులు సిబ్బంది మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్రలో భాగంగా వివిధ కార్యక్రమాలు ద్వారా ప్రజల్లో యోగా పట్ల చైతన్యం తీసుకు రావాలని, అందుకే నెలరోజులుగాయోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని,కార్యక్రమాలు ద్వారా ప్రజల్లో యోగా పట్ల చైతన్యం తీసుకు రావాలని, అందుకే నెలరోజులుగాయోగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నారని



భక్తవత్సలంతెలిపారు. ఈకార్యక్రమంలోజవులి లక్ష్మీనారా యణ, గాజుల రమేష్, రత్నయ్య శెట్టి, కట్టా నారాయణ, రామచంద్ర, గీతాంజలి స్టూడియో లక్ష్మీనారాయణ, బాలాజీ ప్రసాద్, సురేష్, రమేష్, నరసింహులు, క్రిష్టప్ప, గణేష్, టీచర్స్, పంచాయతీ సిబ్బంది, గోరంట్ల ప్రజలు మహిళలు మరియు పిల్లలు అనేక మంది పాల్గొన్నారు

## కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న మోడల్ స్కూల్ విద్యార్థులు



గార్లదిన్నె జూన్ 9 మనంన్యూస్ : మండల కేంద్రంలోని స్థానిక ఆదర్శ పాఠశాలలో చదువుతున్న ముగ్గురు విద్యార్థులకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరపున షైనింగ్ స్టార్ అవార్డ్స్ లభించాయి. మండల టాపర్ గా నిలిచిన బండి బాల చేతన్ కు 583, సాయి అఖిలారెడ్డి 577, సాకే శీను 501 మార్కులు సాధించి కలెక్టర్ మరియు ప్రజా ప్రతినిధుల చేతుల మీదుగా అవార్డు స్వీకరించారు. ఆదర్శ పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు అవార్డుకు ఎన్నిక కావడం హర్షనీయమని, ప్రిన్సిపల్ సతీష్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఎన్నిక అయిన విద్యార్థులకు, మంచి బోధన అందించిన ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్తులో పాఠశాల మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు. అవార్డ్స్ రావడం పట్ల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మండల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



D. Bala Chetan K. Sai Akhila Reddy S. Seenu

## ప్రాథమిక పాఠశాలకు పాఠ్యపుస్తకాల చేరవేత

ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు



అగళి, జూన్ 09 మనం న్యూస్ : మండలంలోని 37 ప్రాథమిక పాఠశాలలన్నిటికీ పాఠ్య పుస్తకాలు నోట్ పుస్తకాలను సోమవారం పంపిణీ చేసినట్లు ఎంఈఓ2చంద్రశేఖర్‌నాయుడుతెలిపారు.ఈసందర్భంగాఆయన మా ట్లాడుతూ సోమవారం ఎం ఆర్ సి కార్యాలయం సిబ్బంది ద్వారా ఉదయం నుంచి పుస్తకాలను బాడుగ టెంపో వాహనంలో తీసుకెళ్లి మండలంలోని ఏ పాఠశాలలకు చేరవేసామన్నారు. 12వ తేదీ గురువారం పాఠశాల పునః ప్రారంభ రోజుతల్లిదండ్రులసమావేశంఏర్పాటుచేసి బయోమెట్రిక్ వేయించుకొని చెట్లతోపాటుపుస్తకాలనుపంపిణీచేయాలనిఆయాపాఠశాలల ప్రధానో పాధ్యాయులకు సూచించారు.ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని అన్నారు




హిందూపురం జూన్ 09 (మనం న్యూస్) : శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తిలో పిసిసి అధ్యక్షురాలు శర్మిలారెడ్డి కార్యకర్తల సమావేశం సాయి ఆరామం ఫంక్షన్ హాల్లో మంగళవారం నిర్వహిస్తున్న దృష్ట్యా సోమవారం డిసిసి అధ్యక్షులు యం.యచ్.ఇనాయతుల్లా సమావేశం ఏర్పాట్లను స్వయంగా దగ్గరుండి పరిశీలించారు. అదే విధంగా ఈ సమావేశం గూర్చి జిల్లా ఎస్పీ రత్నతో వివరించడానికి ఆయన మర్యాద పూర్వకంగా కలిశారు. అందుకు జిల్లా ఎస్పీ సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఆయనతోపాటు రాష్ట్ర ఉపాధ్యక్షులు కోటా సత్యం,హిందూపురం కో ఆర్డినేటర్ కిఫాయతుల్లా , కాంగ్రెస్ పార్టీ నాయకులు లక్ష్మీనారాయణ, జిల్లా మైనారిటీ సెల్ అధ్యక్షులు ఖుదా బకాష్, ఇందాద్ వుల్లా తది తర నాయకులు ఉన్నారు.

## మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్ల నిర్వాహకులు కృషి చేయాలి

- సైనిక సంక్షేమ శాఖ అధికారి తిమ్మప్ప - రాయలసీమ జిల్లాల స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్ల ఏర్పాటుపై అనంతలో శిక్షణ

అనంతపురము, జూన్ 09 మనం న్యూస్ ప్రతినిధి: మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్ల నిర్వాహకులు కృషి చేయాలని సైనిక సంక్షేమ శాఖ అధికారి పి. తిమ్మప్ప కోరారు. మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల పెన్షన్ సమస్యల పరిష్కారాన్ని సులభతరం చేసేందుకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర సైనిక్ సంక్షేమ డైరెక్టర్ ఆధ్వర్యంలో రాయలసీమ జిల్లాల జోనల్ స్థాయి స్పర్శ్ కామన్ సెంటర్స్ ఏర్పాటు పై నాలుగు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని సోమవారం ఆర్.డీ.టీ ఏ.ఎఫ్. ఎకాలజీ సెంటర్లో ఉమ్మడి జిల్లాల సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప ప్రారంభించారు. ఈ సందర్భంగా విజయవాడ నుండి రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ వి. వెంకట్ రెడ్డి వర్చ్యువల్ కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడుతూ మాజీ సైనికులు, సైనిక వితంతువులు, అమర జవాన్ ల కుటుంబ సభ్యుల పెన్షన్ సమస్యలు, పేర్ల సవరణలు తదితర అంశాల సత్వర పరిష్కారం కోసం కేంద్రీయ సైనిక్ బోర్డు ఏర్పాటు చేసిన స్పర్శ్ వెబ్ అప్ నిర్వహణపై రాష్ట్రంలో ప్రతి జిల్లా సైనిక్ సంక్షేమ అధికారి



కార్యాలయాల్లో కేంద్రీయ సైనిక్ బోర్డు, రాష్ట్ర సైనిక్ బోర్డు ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్న కామన్ సర్వీస్ సెంటర్స్ నిర్వహణపై శిక్షణ కార్యక్రమాన్ని దశల వారిగా నిర్వహిస్తున్నామ న్నారు. ఈ కార్యక్రమాన్ని రాయల సీమ జిల్లాల జోన్ నుండి మొదలుపెట్టి , ట్రైనింగ్ నిర్వహణకు ప్రత్యేక ఏర్పాట్లు చేసిన అనంతపురము జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప ను డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి అభినందించారు. స్పర్శ్ కామన్ సర్వీస్ సెంటర్స్ నిర్వహణకోసం రాయలసీమ జిల్లాలలో ఒక్కో జిల్లా నుండి ఇద్దరు చొప్పున మాజీ సైనికులను ఎంపిక చేసి నాలుగు రోజుల పాటు రెసిడెన్షియల్ ట్రైనింగ్ ను ఆర్.డీ.టీ ఏ.ఎఫ్ ఎకాలజీ సెంటర్లో నిర్వహిస్తున్నామ న్నారు.ఈ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని డైరెక్టర్ కోరారు. డైరెక్టరు కార్యాలయం అసిస్టెంట్ డైరెక్టర్ కెప్టెన్ డాక్టర్ సత్యప్రసాద్ వర్చ్యువల్ గా విజయవాడ నుండి పాల్గొన్నారు. శిక్షణ ప్రారంభం అనంతరం, ఉమ్మడి అనంతపురం జిల్లా సైనిక సంక్షేమ అధికారి పి. తిమ్మప్ప మాట్లాడుతూ మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యుల పెన్షన్ సమస్యలపరిష్కారానికిస్పర్శ్‌కామన్ సర్వీస్ సెంటర్ల నిర్వాహకులు సానుభూతితో పని చేయాలని సూచించారు. రాష్ట్ర సైనిక సంక్షేమ శాఖ డైరెక్టర్ బ్రిగేడియర్ వెంకట్ రెడ్డి ఎంతో శ్రద్ధ తీసుకుని ఏర్పాటు చేసిన స్పర్శ్ శిక్షణ కార్యక్ర మంలో అన్ని అంశాలపై శ్రద్ధతో అవగాహన పొందాలన్నారు. శిక్షణ అనంతరం వారి వారి జిల్లాల్లో మాజీ సైనికులకున్న స్పర్శ్ పెన్షన్ వెబ్ యాప్ సమస్యలను గుర్తించి వెంటనే పరిష్కారం చేయాలని ఆయన సూచించారు. శిక్షణ కార్యక్రమంలో బాపట్ల జిల్లా నుండి వచ్చిన ట్రైనర్ రెడ్డి శ్రీనివాస వరప్రసాద్, లక్ష్మణ రావు, రాయల సీమ జిల్లాల స్పర్శ్ కామన్ సర్వీస్‌సెంటర్స్‌నిర్వాహకులు, జిల్లా సైనిక్ సంక్షేమ కార్యాలయసిబ్బంది గిరీష్, బాబా ఫక్రుద్దీన్, అమర్ లాల్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కె ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గర్భవతులకు అన్నదానం



సింగనమల జూన్ 9 మనంన్యూస్ : సింగనమల మండల పరిధిలోని తరిమెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్ష మాతృ అభియాన్ ప్రోగ్రాం జరిగినది ఈ కార్యక్రమంలో దాదాపు 74 మంది గర్భిణీ స్త్రీలు వచ్చారు, వీరందరికి తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ వైద్య పరీక్షలు, మరియు రక్త పరీక్షలు నిర్వహించి, సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది, ముఖ్యంగా ప్రతి గర్భిణీ స్త్రీ మూడో నెలలోనే వైద్య సిబ్బంది దగ్గర నమోదు చేయించుకుని టీటీ ఇంజక్షన్ వేయించుకొని, ప్రతినెల క్రమము తప్పకుండా ఉచితంగా వైద్య పరీక్షలు, మరియు రక్త పరీక్షలు, మరియు ఉచితంగా రెండుసార్లు స్కానింగ్ కూడా ఉపయోగించు కొనవలెనని తెలియజేయడమైనది, పోషకాహారము రక్తహీనత గురించి అవగాహన కల్పిస్తూ ప్రతి గర్భిణీ స్త్రీ ఖచ్చితముగా ఐరన్ మాత్రలు వాడాలని, అంగన్వాడి సెంటర్లో ఉచితంగా అందించేటువంటి పోషకాహారము మరియు గుడ్లు తీసుకొనవలెను, ఈ జాగ్రత్తలన్నీ పాటిస్తూ, వైద్య సిబ్బంది పర్యవేక్షణలో ఆరోగ్యవంతమైన శిశువులకు జన్మనివ్వాలని, తెలియజేశారు వివిధ గ్రామాల నుంచి వచ్చిన గర్భిణీ స్త్రీల అందరికీ ఉచితంగా దాతలు భోజనం ఏర్పాటు చేశారు , భోజనం ఏర్పాటు చేసిన దాతలైన కె ఆర్ ఫౌండేషన్ కృష్ణారెడ్డి కొటేశ్వర్ రెడ్డి,మారుతీ, హరి,ఆజాద్ వలి చెన్నయ్య, కుమార్, రమేష్,వీరందరికీ తరిమెల వైద్యాధికారి డాక్టర్ శంకర్ నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు, ఈ విధంగా నెలకు ఒకసారి ఈ కార్యక్రమానికి వచ్చిన గర్భని స్త్రీలకు మధ్యాహ్నము భోజనం అందించుటకు దాతలు ముందుకు రావాలని కోరడమైనది , ఈ కార్యక్ర మంలో డాక్టర్ శంకర్ నాయక్ పి హెచ్ ఎన్ లలిత, సూపర్వైజర్ నాగమ్మ, ల్యాబ్ టెక్నీషియన్ తిప్పేస్వామి,మిడ్ లెవెల్ హెల్త్ ప్రొవిడర, ఆరోగ్య కార్యకర్తలు,ఆశా కార్యకర్తలు కెఆర్ ఫౌండేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజన్ డాక్యుమెంట్ జిల్లా యూనిట్ ప్రారంభం

- ఇది అన్ని రంగాల్లో ముందడుగు - జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్



పుట్టపర్తి, జూన్ 09 మనంన్యూస్ : స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ జిల్లా యూనిట్‌ను జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ కలెక్టరేట్లో సోమవారం ప్రారంభించారు. కలెక్టరేట్‌లోని జిల్లా ముఖ్య ప్రణాళికా శాఖ కార్యాలయంవద్ద ఈ యూనిట్‌ను ఏర్పాటు చేశారు. దీనిని ప్రారంభించిన అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అమరావతి నుంచి నిర్వహించిన వర్చువల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, సిపిఓ విజయ్ కుమార్ ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వికసిత్ భారత్ కు అనుగుణంగా, స్వర్ణ ఆంధ్ర 2047 విజన్ డాక్యుమెంట్ సాధించేందుకు అన్ని నియోజకవర్గాల్లో యూనిట్ కార్యాలయాలను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఇది అన్ని రంగాల్లో ముందడుగు అని పేర్కొన్నారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో జిల్లా, నియోజకవర్గ, మండల, సచివాలయ స్థాయి విజన్ డాక్యుమెంట్లు రూపొందించామని చెప్పారు. రానున్న ఈ ఐదేళ్లలో సాధించే అభివృద్ధితోపాటు, 2047 నాటికి సాధించాల్సిన అభివృద్ధిని కూడా ఈ డాక్యుమెంట్లలో పొందు పరచడం జరిగిందని చెప్పారు. ప్రజల తలసరి ఆదాయాన్ని పెంచడం, ఉద్యోగాలను ఇవ్వడం, మౌలిక వసతులను కల్పించడం, అభివృద్ధి తదితర అంశాలు ఈ యాక్షన్ ప్లాన్‌లో ఉన్నాయని అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి విజనరీ ముఖ్యమంత్రిగా పేరుందని, ఆయన రూపొందించిన విజన్ ప్లాన్ భవిష్యత్తులో గొప్ప ఫలితాలను ఇస్తుందని చెప్పారు. ఏడాదిలోనే దీనికి పునాది పడిందని చెప్పారు. ప్రతీ నియోజకవర్గానికీ ఐదుగురు సభ్యుల బృందాన్ని కూడా నియమించామన్నారు. అసమానతలను తొలగించేందుకు పి4 విధానం ఒక మార్గమని అన్నారు.

## అమరావతి రాజధానిని వేశ్యల రాజధానిగా వ్యాఖ్యానించడం ఆక్షేపణీయం

హిందూపురం టౌన్ జూన్ 9 మనంన్యూస్ : సాక్షి ఛానల్ లో కృష్ణమరాజు చేసిన వ్యాఖ్యలను ఖండిస్తు అతను మహిళా లోకానికి క్షమాపణలు చెప్పి తన వ్యాఖ్యలు వెనక్కి తీసుకోవాలని తెలుగు మహిళలు పేర్కొన్నారు.లైవ్ డిబేట్లో ఆయన అమరావతిరాజధానినివేశ్యలరాజధానిగా వ్యాఖ్యానించడం ఆక్షేపణీయమన్నారు.గతంలోనూ భారత రాజ్యాంగాన్ని అంబేద్కర్ రాయలేదని కృష్ణంరాజు చెప్పిన విషయాన్ని ప్రజలు ఇంకా మరువలేదని



కుక్క తోక రా వంకర అన్నట్టు ప్రతిసారి వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్న అతను మతిస్థిమితంపై కూడా అనుమానాలు కలుగు తున్నాయని అలాంటి వ్యక్తులు సభ్య సమాజంలో ఉంటే గొడవలు జరిగే ప్రమాదం ఉందని తెలిపారు.మహిళలను, దళితులను కించపరిచే ప్యూడలిస్టు వ్యక్తులను డిబేట్లో బహిష్కరించాల న్నారు.ఆదివారం కూటమి మహిళలు హిందూ పురం పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన వారిలో రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ పరిమళ,మాజీ సర్పంచ్ చెన్నమ్మ , కౌన్సిలర్ మంజుల, పొదుపు సంఘాల అధ్యక్షురాలు విజయ లక్ష్మీ, వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ డైరెక్టర్లు వెంకటలక్ష్మి, మాళక్క, అరుణ తదితర తెలుగు మహిళలు వున్నారు.

## యోగ ద్వారా మనిషికి మానసిక ప్రశాంతత




**అగళి,జూన్ 09,మనంన్యూస్:** మండలంలో అధికారులు నాయకుల ఆధ్వర్యంలో యోగేంద్ర పై ర్యాలీ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అగళి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గ్రామంలో వాడవాడలా యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహణలో వారు మాట్లాడుతూ ప్రతి మనిషి ప్రతినిత్యం ఒక గంట యోగా చేయడం ద్వారా మనిషికి మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని అంతేకాకుండా యోగా చేయడంవల్లసంపూర్ణమైనఆరోగ్యంగా ఉంటారని అన్నారు.అందుకే ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న యోగాంధ్రలో భాగంగా జిల్లా కలెక్టర్ చేతన్ కుమార్ ఆదేశాలతో మండలంలో యోగాపై అవగాహన ర్యాలీ నిర్వహించామని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి ఉమేష్, జయప్ప మాజీ సింగ ల్విండో అధ్యక్షుడు శ్రీనివాస్, మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు శివరాములు, శిల్ప కెంచుయాదవ్, సీనియర్ నాయకులు కేఎన్ రమేష్, దాసప్ప,ఎంపీడీవో యాదవేంద్ర, తాసిల్దార్ సుబ్బారావు, ఎంఈఓ 2 చంద్రశేఖర్ నాయుడు, ఏపీఓ మంజునాథ్, ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి, రెవిన్యూ సిబ్బంది,ఉపాధి హామీ సిబ్బంది,డిఆర్డిఏఐకెపి సిబ్బంది, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు



కూడేరు జూన్ 9 (మనం న్యూస్) కూడేరు మండల పరిధిలోని కమ్మూరు గ్రామ సచివాలయం నందు రైతులకు రాష్ట్ర ఎన్ డి ఏ ప్రభుత్వం సబ్సిడీ విత్తన వేరుసెనగకాయలు సోమవారం పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా రైతులు ప్రతి ఒక్కరూ రైతు సేవ కేంద్రం నందు నమోదు చేసుకోవాల్సిందిగా అగ్రికల్చర్ సిబ్బంది ప్రజలను కోరారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎక్కులూరిచిన్న రంగారెడ్డి. తెలుగుదేశం పార్టీ నాయకులు పెనకచర్ల ఎర్రిస్వామి. రైతు సేవ కేంద్ర సిబ్బంది, సచివాలయం సిబ్బంది అరవకూరు కమ్మూరు గ్రామ రైతులు పాల్గొన్నారు..

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**పుట్టపర్తి జూన్ 9 మనంన్యూస్ :** వర్షాకాలం ఆసన్నమవుతున్న నేపథ్యంలో జిల్లావ్యాప్తంగా సీజనల్ వ్యాధులు ప్రజల కుండా గట్టి చర్యలు తీసుకోవాలని శ్రీ సత్య సాయి జిల్లా ఆరోగ్య వైద్య శాఖ అధికారిని ఫిరోజాబేగం సోమవారం శ్రీ సత్యసాయి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పుట్టపర్తి డివిజనల్ స్థాయిలో మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజర్స్ సిబ్బందికి జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఫైరోజ బేగం పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎం సి హెచ్, ఎన్సిడి ,సిడి చిన్న పిల్లలకు వేసే వ్యాధి నిరోధక టీకాలు గర్భవతులకు నిర్వహించే వైద్య పరీక్షలు ,వివిధ రకాల రక్త పరీక్షలు మీద సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇందులో పిహెచ్సి స్థాయిలో జరిగే అన్ని ప్రోగ్రామ్స్ మీద వంద శాతం సాధించాలని తెలిపారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ సమావేశంలో డిపిఓ నాగరాజు, ఎస్ ఓ కళాధర్ డిపిహెచ్ఎన్ఓ వీరమ్మ ఎపిడి మాలజిస్ట్ బాలాజీ నాయక్, డివిజన్ పరిధిలోని వైద్యాధికారులు సూపర్వైజర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కూటమి పాలకులకు కనీస బాధ్యత లేదా?



- ఎంతసేపు దోచుకోవడం.. దాచుకోవడం..కమీషన్ల కోసం కొట్టుకోవడం తప్పితే ప్రజలకు రక్షణ కల్పించరా ?
- దళిత గిరిజన బాలికలపై ఇన్ని అఘాయిత్యాలు జరుగుతున్నా పాలకులకు పట్టదా ?
- హెూంమంత్రి అనిత మహిళలకు రక్షణ కల్పించడంలో విఫలమయ్యారు
- ఉమ్మడి అనంతపురం జిల్లాలో 20 నుంచి 25 మంది మహిళలు అదృశ్యం
- జిల్లాలోని దళిత ఎమ్మెల్యే లకు ఈ ఘోరాలు కనిపించడం లేదా?
- కనీసం వారిని పరామర్శించాలన్న ఆలోచన కూడా రాకపోవడం సిగ్గు చేటు
- ఈవీఎంల పుణ్యమా అని గెలిచిన మీకు మహిళల మానప్రాణాల గురించి ఏం తెలుస్తుందిలే?
- ఎక్కడో ఉన్న మాజీ సిఎం జగన్మోహన్ రెడ్డిని విమర్శించడం పక్కన పెట్టి బాధితులకు న్యాయం చేయండి
- అనంతపురం జిల్లా ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షురాలు, ఆత్మకూరు ఎంపీపీ సుబ్బర హేమలత

**ఆత్మకూరు జూన్ 09 మనం న్యూస్ :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రోజు నుంచి మహిళలపై దాడులు జరుగుతూనే ఉన్నాయి..కానీ కూటమి పాలకులు మాత్రం ఎంతసేపూ దోచుకోవడం..దాచుకోవడం... కమీషన్ల కోసం కొట్టుకోవడం తప్ప ప్రజా సంక్షేమాన్ని గాలికి వదిలేశారని ... ఇంకెప్పటికి వీరికి ప్రజలకు రక్షణ కల్పించాలన్న ఆలోచన వస్తుంది? అని ఎంపీపీల సంఘం ఉపాధ్యక్షురాలు, ఆత్మకూరు ఎంపీపీ సుబ్బర హేమలత ప్రశ్నించారు. సోమవారం ఆమె మండల కేంద్రంలోనీ తన కార్యాలయంలో సర్పంచ్ ఎగ్గిడి వరలక్ష్మి, కురుబ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ పార్వతమ్మతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఉమ్మడి అనంతపురం జిల్లా పరిధిలో గత నాలుగు రోజుల వ్యవధిలోనే ఇద్దరు బాలికలపై అఘాయిత్యాలు జరిగితే జిల్లాలోని కూటమి ప్రజాప్రతినిధులెవరు కూడా సదరు బాలికల కుటుంబాలను పరామర్శించిన పాపాన పోలేదన్నారు. ఎంతసేపు కమీషన్లు, కాదంటే డైవర్షన్ పాలిటిక్స్ .. న్యాయం చేయమని అడిగితే వారిపైనే ఎదురు కేసులు పెట్టడం తప్ప మహిళా రక్షణ పట్టదా అని ప్రశ్నించారు. ఇటీవల రామగిరి మండలం ఏడుగుర్రాల పల్లెకు చెందిన దళిత యువతిపై 14 మంది దుర్మార్గులు అత్యాచారానికి పాల్పడితే కనీసం ఆ బాలికను పరామర్శించే సమయం లేదా? అని విమర్శించారు. కామాంధుల చేతిలో నరకం అనుభవించిన ఆ బాలిక బాధ్యతను ప్రభుత్వం తీసుకొని నిందితులను కఠినంగా శిక్షించాల్సింది పోయి దుర్మార్గులను వేనకేసుకురావడం సిగ్గుచేటన్నారు. ఈ ఘటన మరవకముందే అనంతపురం నగరానికి చెందిన గిరిజన యువతిని అత్యంత కిరాతకంగా చంపేసి నగర శివార్లలో పడేశారని ఎంపీపీ సుబ్బర హేమలత ఆవేదన వ్యక్తం చేశారు. గత మంగళవారం అంటే ఈ నెల 3న తమ కూతురు కనిపించట్లేదని బాలిక తల్లిదండ్రులు అనంతపురం 1వ పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే పోలీసులు కనీసం స్పందించకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా ప్రతిపక్ష పార్టీపై విమర్శలు చేయడం మాని బాధిత కుటుంబాలకు అండగా నిలవాలని కోరారు.దళిత హెూంమంత్రి, మంత్రులకు, ఎమ్మెల్యేలకు కనిపించదా? అనంతపురం జిల్లాలో దళిత,గిరిజన యువతులపై వరుసగా అత్యాచారం, హత్యాచారం ఘటనలు జరిగితే హెూంమంత్రి వంగలపూడి అనిత స్పందించకపోవడం సిగ్గు చేటని ఆమె మండిపడ్డారు. హెూంమంత్రి అసమర్థత వల్లే ఇన్ని దారుణాలు చోటు చేసుకుంటున్నాయని ఆరోపించారు. అలాగే అనంతపురం జిల్లాలోనీ శింగనమల, మడకశిర ఎమ్మెల్యేలకు కూడా ఈ దారుణాలు కనిపించలేదా అని ప్రశ్నించారు. మాజీ సిఎం జగన్మోహన్ ఫోటోలు ఉండకుడదంటూ నానాయాగీ చేయడం.. నిరంతరం మాజీ సీఎం పై ఆరోపణలు చేయడం అయితే వచ్చు గానీ..దళిత, గిరిజన బిడ్డలకు ఇంత అన్యాయం జరుగుతున్నా నోరు మెదపకపోవడం అన్యాయం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టినప్పటి నుండి ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపు 20 నుంచి 25 మంది మహిళలు అదృశ్యం అయితే ఇంతవరకు ఎంత మందిని రక్షించారు అని ప్రశ్నించారు .ఈవీఎంల పుణ్యమా అని గెలిచిన మీకు మహిళల మాన, ప్రాణాలగురించి ఏం తెలుస్తుందిలే? అని అన్నారు. ఇప్పటికైనా బాధిత కుటుంబాలకు న్యాయం జరిగేలా చూడాలని, అలాగే పోలీసులు కూడా నిష్పక్షపాతంగా విచారణ జరిపి నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాలకు న్యాయం జరగకపోతే వైఎస్సార్సీపీ తరఫున ఆందోళనకు వెనుకాడబోమని ఆమె హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శిరీష రెడ్డి వన్నూరప్ప తదితరులు పాల్గొన్నారు

## కూడేరలో ఎగసిన గంగమ్మ పయ్యావుల బ్రదర్స్ చొరవతో త్రాగునీటి కోసం ప్రత్యేక చొరవ



### ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఆదేశాల మేరకు వెంటనే బోర్ ఏర్పాటు

**కూడేరు జూన్ 9 (మనం న్యూస్):** ఉరవకొండ నియోజకవర్గం కూడేరు మండలం ఉదిరిపికొండ గ్రామం నందు గత 20 రోజులుగా త్రాగునీటి ఇక్కట్లతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి కావడం జరిగిన విషయం తెలిసినదే, త్రాగునీటి కోసం మహిళలు ఖాళీ బిందెలతో జాతీయ రహదారిపై రాస్తారోకో ధర్నా కార్యక్రమం చేపట్టిన తర్వాత అధికారులు ప్రజా ప్రతినిధులు స్పందన లేకపోవడంతో, గ్రామ ప్రజలు నీటి ఎద్దడిని నివారించడానికి తెలుగుదేశం పార్టీ నాయకులు పయ్యావుల శ్రీనివాసులు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించి త్రాగు నీటి కోసం సోమవారం బోరు వేయడం జరిగినది, నీరు పుష్కలంగా బయటికి రావడంతోగ్రామ ప్రజలు గంగా దేవికి ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ కు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పయ్యావుల శ్రీనివాసులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు, వెంటనే ప్రత్యేక పైప్లైన్ల ద్వారా నీటిని గ్రామ ప్రజలకు తక్షణమే అధికారులు ఏర్పాటు చేయాలని గ్రామ ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకులు అధికారులను కోరారు.. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ కుల్లాయి స్వామి, ఈ ఓ ఆర్ డి, ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీర్ నాగదివ్య, గ్రామపంచాయతీ కార్యదర్శి పరమేష్,తెలుగుదేశం పార్టీ నాయకులు పోల మహేష్, వీరుపాక్ష, వీరబద్ర, పాల వెంకటేష్, ధనుజయ తదితరులు పాల్గొన్నారు.

## కూడేరు విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ కార్యక్రమంలో అవార్డులు పంపిణీ



### జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అందుకున్న విద్యార్థిని విద్యార్థులు

**కూడేరు జూన్ 9 మనంన్యూస్ :** జిల్లా కేంద్రంలోని జి ఆర్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా స్థాయి సైనింగ్ స్టార్స్ కార్యక్రమం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడంజరిగింది, ఈ కార్యక్రమంలో కూడేరు మండలం నుండి నలుగురు విద్యార్థులు అవార్డులను పొందడం జరిగి నది, ప్రభుత్వ పాఠశాలలో, ఇంటర్మీడియట్ కళాశాలలో పదవ తరగతి, ఇంటర్మీడియట్ ఫలితాలలో ఉత్తమ మార్కులు సాధించిన మండల స్థాయి టాపర్లను గుర్తించి ఒక్కొక్కరికి ఇరవై వేల నగదు ప్రోత్సాహం,సర్టిఫికెట్ను సోమవారం అందజేయడం జరిగింది,గ్రామీణ ప్రాంత పేద విద్యార్థులను ఉన్నత చదువులు చదివేందుకు ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ఎన్ డి ఏ కూటమి ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ విద్యార్థులను ప్రోత్సహించేలా ఈ కార్యక్రమం ప్రభుత్వం తీసుకువచ్చింది అని తెలియజేశారు.కూడేరు ఉన్నత పాఠశాల నుండి ఈడిగ గాయత్రి ,,మాసుల జాహ్నవి. అలాగే కరుట్లపల్లి ఉన్నత పాఠశాల నుండి కుమ్మెత జయసూర్య రెడ్డి, నొస్సం నికిత, ఈ నలుగురు విద్యార్థులకు ఈ అవార్డులు అందుకున్నారు,వీరిని ఆయా పాఠశాలప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారులు మహమ్మద్ గౌస్, సాయికృష్ణాఅభినందించారు..

# గోరంట్ల వివేకానంద పాఠశాల విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ అవార్డ్స్




**గోరంట్ల జూన్ 09 మనం న్యూస్** : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 2024 - 2025 విద్య సంవత్సరం లో10 వ తరగతి, ఇంటర్ లలో ప్రతిభా వంతులైన విద్యార్థులకు సత్య సాయి జిల్లా సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో కొత్త చెరువు శ్రీ వెంకటేశ్వర కళ్యాణమండపంలో జిల్లా కు చెందిన విద్యార్థులకు షైనింగ్ స్టార్స్ - 2025 అవార్డులు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా కలెక్టర్ టి యస్ చేతన్, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి, జిల్లా విద్యాశాఖాధికారి క్రిష్ణప్పలు పాల్గొన్నారు. గోరంట్ల పట్టణంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు సాయి వాత్సల్య 600 మార్కులకు గాను 593, అదేవిధంగా కే.రోహిత్ 600 మార్కులకు గాను 593. మేదర హిత్య 500మార్కులకు గాను 475 మార్కులు సాధించిన విద్యార్థులకు 20 వేల రూపాయల చెక్కు, ప్రశంసా పత్రం., మెడల్స్ అందుకొన్నారు.




# పిడుగుపాటుకు నలుగురికి గాయాలు



**హిందూపురంజూన్ 09 (మనం న్యూస్)** : శ్రీ సత్య సాయి జిల్లా హిందూపురం నియోజకవర్గం మోతుకపల్లిలో పిడుగుపాటుకు నలుగురు యువకులకు తీవ్ర గాయాలు. దాదాపు మధ్యాహ్నం 4:30 నుండి 5 గంటల సమయంలో కురిసిన వర్షానికి వెళ్లి చెట్టు కింద నిలబడిన 5 మందిలో నలుగురికి పిడుగుపాటుకు తీవ్రగాయాలు, అక్కడే వారితో పాటు ఉన్న చిన్న పిల్లాడు మూత్ర విసర్జన కోసం పక్కకు వెళ్ళగా, వచ్చేలోపు నలుగురు కిందపడి ఉండడం చూసి మోత్కుపల్లి గ్రామస్తులకు మొబైల్ ద్వారా ఫోన్ చేసి తెలిపాడు. వెంటనే వారి బంధువులు మరియు గ్రామ ప్రజలు వెంటనే ఘటన స్థలానికిచేరుకునిచికిత్సనిమిత్తంహిందూపురంప్రభుత్వాసుపత్రికి తరలి ంచారు.గాయపడిన వారిలో తరుణ్ (20), వంశి (25), రాకేష్ (18), ప్రజ్జు (25) నలుగురుమోతుకపల్లికిచెందినవారు.ఈ ఘటనలో ఎవరికి ఎలాంటి ప్రాణాన్ని కలగలేదు,ప్రభుత్వఆసుపత్రికి పోలీసు సిబ్బంది చేరుకొని విచారణ చేపట్టారు.



# అనంత మెడికల్ కళాశాలలో యోగాంధ్ర : యోగాతోనే ఒత్తిడికి ఉపశమనం

- మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు - యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ జిల్లా వైద్య శాఖ అధికారి డాక్టర్ ఇ.బి.దేవి



**అనంతపురం సిటీ ప్రతినిధి జూన్ 9 మనం న్యూస్ :** భారతదేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నెల రోజులపాటు మే 21 నుంచి జూన్ 21 వరకు యోగాంధ్ర కార్యక్రమం ను జిల్లా గౌరవ కలెక్టర్ అండ్ మేజిస్ట్రేట్ డాక్టర్ వి వినోద్ కుమార్ పర్యవేక్షణలో మెడికల్ కళాశాల ఆడిటోరియం ఆవరణంలో ఘనంగా జరిగింది. మెడికల్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాల, ప్రభుత్వ సర్వజన వైద్యశాల, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, వివేకానంద యోగ కేంద్ర, జిల్లా ఆయుష్ శాఖ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రఖ్యాత యోగ గురువులు ఎర్రంశెట్టి ఆంజనేయులు, డాక్టర్ రిచా రెడ్డి ల ఆధ్వర్యంలో యోగ ప్రోటోకాల్ ఆసనాలను, ప్రాణాయామాలను వైద్య విద్యార్థులతో, డాక్టర్లతో, వివేకానంద యోగ కేంద్ర సభ్యులతో వేయించారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్యరావు మాట్లాడుతూ యోగ ఒత్తిడి ఉపసమనమునకు ఉపయోగపడు తుందని, భారతదేశ వారసత్వ సంపద యోగా అని గౌరవ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపు మేరకు ప్రపంచంలోని 175 దేశాలు అత్యంత ఘనంగా ఈ నెల 21వ తారీఖున అంతర్జాతీయ యోగా దినోత్సవం జరుపుకోబోతుందని, దీనికి ముందస్తుగా మన గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడుయోగేంద్ర కార్యక్రమం ద్వారా విస్తృతమైన అవగాహనను ప్రజలందరికీ, పల్లె గ్రామాలకు కూడా విస్తరించి యోగతో ఆరోగ్యాన్ని కాపాడుకునేలా చేస్తున్నారని తెలిపారు. జిల్లా వైద్య శాఖ అధికారి యోగాంధ్ర నోడల్ ఆఫీసర్ డాక్టర్ ఈ బి దేవి మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వి వినోద్ కుమార్ ఆదేశాల మేరకు ప్రతిరోజు ఒక్కో శాఖ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అనంతనగరంలోని ప్రజలందరికీ అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని మెడికల్ కళాశాలలో వైద్య విద్యార్థులకు దీనిపైన అవగాహన కల్పించాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని మెడికల్ కళా శాల ప్రభుత్వసర్వ జనవైద్యశాలసిబ్బందిఏర్పాటు చేయడం అభినంద నీయమన్నారు. హౌస్ సర్జన్ డాక్టర్ యశ్వంతి రాయల్ ప్రదర్శించిన యోగ అభినయాలు అం దరిని మంత్రముగ్ధులను చేశాయి. ఈ కార్యక్రమంలో మెడి కల్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య డాక్టర్ ఎస్ మాణిక్య రావు, జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ బి దేవి, హాస్పిటల్ అడ్మినిస్ట్రేటర్ మల్లికార్జున రెడ్డి, సహాయ ఆర్ ఎంఓలు డాక్టర్పద్మజ, డాక్టర్ హేమలత, సీనియర్ ప్రొఫెసర్లు డాక్టర్ ఆత్మరామ్, డాక్టర్ కె ఎల్ సుబ్ర హ్మణ్యం, డాక్టర్ మనోరంజన్ రెడ్డి, డాక్టర్ ఉమామహేశ్వర రావు, వివేకానంద యోగ కేంద్ర అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, ఆయుష్ డాక్టర్ లాల్య నాయక్, మెడికల్కళాశాల ఎన్ఎస్ఎస్ప్రోగ్రామ్ఆఫీసర్డాక్టర్ఆదిరెడ్డి పరదేశి నాయుడు, జిల్లావైద్య ఆరోగ్యశాఖసిబ్బంది యుగంధర్,త్యాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తన్మయి హత్యా నిందితులను కఠినంగా శిక్షించాలి

- నిర్లక్ష్యం చేసిన 1 టౌన్ పోలీసులపై చర్యలు తీసుకోవాలి - సిపిఎం ఆధ్వర్యంలో టవర్‌క్లాక్ వద్ద రాస్తారోకో
- విద్యార్థినిలు మహిళలపై అత్యాచారాలు హత్యలు అమానుషం - సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి




**అనంతపురం క్రైమ్ జూన్ 9 మనం న్యూస్ :** అనంతపురం నగరంలోని రామక్రిష్ణ కాలనీకి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని తన్మయిని హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని సిపిఎం నగర కార్యదర్శి వి.రామిరెడ్డి డిమాండ్ చేశారు. ఇంటర్ విద్యార్థిని గిరిజన తన్మయి హత్య, రామగిరిలో దళిత మైనర్ బాలిక పై అత్యాచార ఘటనలో నిందితులను శిక్షించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న పోలీసులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం అనంతపరం టవర్క్లాక్ సర్కిల్లో రాస్తా రోకో నిర్వహించారు. జాతీయ రహదారిపై సిపిఎం నాయకులు, కార్యకర్తలు బైటాయించి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహించారు. ట్రాఫిక్ సమస్య తలెత్త డంతో ట్రాఫిక్ పోలీసులు నాయకులను ఆందోళన విరమించాలని కోరారు. ఇద్దరు విద్యార్థినిలపై అత్యాచారం, హత్య జరిగితే పోలీసు యంత్రాంగం ఏమైందంటూ నిలదీశారు. ఈ క్రమంలో పోలీసులకు సిపిఎం నాయకులకు వాగ్వివాదం చోటు చేసుకుంది. ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడటంతో సిఐ వెంకటేష్ నాయక్ సమస్య గుర్తించి ఆందోళన విరమించాలని నాయకు లను సూచించారు. దీంతో వారు ఆందోళన విరమించారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వరుసగా విద్యార్థినిలపై జరిగిన ఘటన కలిచి వేస్తోందన్నారు. రామగిరి మండలం, ఏడు గుర్రాల గ్రామంలో మైనర్ దళిత బాలికను దుండగులు బెదిరించి, వీడియోలు చిత్రించి 6 నెలలుగా 14 మంది అత్యాచారం చేసి బాలిక జీవితాన్ని నాశనం చేశారన్నారు. అది మరకముందే రామక్రిష్ణ కాలనీకి చెందిన ఇంటర్మీడియట్ విద్యార్థిని తన్మయిని ప్రేమ పేరుతో నీచుడు పిలుచుకుని వెళ్లి అతి కిరాతకంగా హత్య చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. చిత్రహింసలకు గురి చేసి బీర్ బాటిల్తో దాడి చేసి హతమార్చారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రేమ పేరుతో విద్యార్థిని ని వంచించి ఇలా హత్య చేయడం దారుణంగా ఉందన్నారు. విద్యార్థిని తల్లి తండ్రులు 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో తమ కుమార్తె కనిపించడం లేదని అనుమానితులను విచారించాలని ఫిర్యాదు చేస్తే నామ మాత్ర చర్యలతో నిర్లక్ష్యం చేశారని మండిపడ్డారు. రామగిరి ఘటనలోనూ పోలీసులు ని ర్లక్ష్యంగా వ్యవహరించారని 6 నెలలుగా మైనర్ బాలిక అత్యాచారానికి గురై చిత్రహింసలు అనభించిందన్నారు. పైగా బాలిక తల్లి మానసిక పరిస్థితి సరిగ్గా లేకపోవడంతో గ్రామం వదిలి వెళ్లిపోవాలంటూ నిందితులు బెదిరింపులకు పాల్పడం చూస్తే పోలీసులు వారికి ఎంత వంత పాడుతున్నారో తెలుస్తోందన్నారు. ఎవరిని రక్షించడాంకి ఇలా మెతక వైఖరి ప్రదరిస్తున్నారో పోలీసు యంత్రాంగం సమాజానికి తెలియజెప్పాలన్నారు. నాయకు ల కోసం విధులు నిర్వహిస్తున్నారా ప్రజల సంరక్షణ కోసం పని చేస్తున్నారో స్పష్టం చేయాలన్నారు. దళిత, గిరిజన విద్యార్థినిలు, మహిళలపై వరుస ఘటనలు జరుగుతుంటే కూటమి ప్రభుత్వం మొద్దు నిద్ర వహస్తున్నట్లు ఉందన్నారు. చిలమత్తులలో అత్తా కోడల పై గ్యాంగ్ రేప్ జరిగిందన్నారు. రామగిరిలో మహిళా ఎమ్మెల్యే, ఆ జిల్లాలో మహిళా మంత్రి,మహిళాఎస్పీఉన్నామైనంబాలికకున్యాయం జరగని దుస్థితి నెలకొంద న్నారు. తన్మయి ఘటనలో స్థానిక ఎమ్మెల్యే రూ.లక్ష ఇచ్చి సరిపెట్టినట్లు ఉంద న్నారు. అమ్మాయి మానం, ప్రాణం రూ.లక్షతో వెలకట్టలే మన్నారు. నిందితు లను శిక్షించేలా ఎమ్మెల్యేలు, మంత్రులు చర్యలు తీసుకోవా లన్నారు. నింది తుల్లో ఏ రాజకీయ పార్టీ వారు ఉన్నా ఉపేక్షించకూడదని డిమాండ్ చేశారు. తన్మయి హత్య నిందితులను, మైనర్ బాలికను అత్యాచారం చేసిన నిందితు లను కఠినంగా శిక్షించాలన్నారు. లేని పక్ష్యంలో పోలీసుల కార్యాలయ వద్ద ఆందోళనలు చేపడతమన్నారు. కూటమి ప్రభుత్వం మహిళల రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈకార్యక్రమంలోసిపిఎంజిల్లానాయకలుచంద్ర శేఖర్రెడ్డి, వలి,ప్రకాష్,మసూద్,ఇర్ఫాన్, సిఐటియు నగర అధ్యక్షులు వెంకటనారాయణ, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు వెంకటేష్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ లక్ష్మి నరసమ్మ, ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఓతురు పరమేష్ పాల్గొన్నారు.